నవతెలంగాణ
మెదక్
గురువారం 21 నవంబర్ 2024 www.navatelangana.com

సీపీఐఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

సీపీఐఎం సీనియర్ నాయకులు వాజిద్ అలీ



నవ తెలంగాణ-పటాన్‌చెరు : నాలుగో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐఎం సీనియర్ నాయకులు వాజిద్ అలీ పిలుపునిచ్చారు. ఆదివారం పటాన్‌చెరు పట్టణంలో సీపీఐఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సీపీఐఎం సీనియర్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాజిద్ అలీ మాట్లాడుతూ సీపీఐఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు జనవరి 25, 26, 27, 28 తేదీలలో నాలుగు రోజులపాటు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయన్నారు ఇందులో భాగంగానే సీపీఐఎం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్, వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు ఇవ్వాలని, జిల్లాలో ఇతర భూ సమస్యలు పరిష్కరింప చేయాలని సీపీఐఎం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నదన్నారు. ప్రజల నుంచి సేకరించిన విరాళాలను పార్టీ రాష్ట్ర మహాసభలకు ఉపయోగిస్తామన్నారు. అందుకు పట్టణంలోని వ్యాపారస్తులు ఇతర ప్రజానీకం అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐఎం ఏరియా కమిటీ కార్యదర్శి బి నాగేశ్వరరావు, పాండురంగారెడ్డి, గంగాధర్, మని రాజు, శ్రీధర్, బంగారు రాజు, కె.వి. రావు, నాయుడు బాబు ఇతరులు పాల్గొన్నారు.

నూజివీడు సీడ్స్ నూతన ఉత్పాదన

ఎన్పీ8912 విడుదల



నవతెలంగాణ-సిద్దిపేట : నూజివీడు సీడ్స్ వారి నూతన సన్న రకం ఎన్పీ8912 వంగడాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా స్థానిక శ్రీ క్రాంతి ఆగ్రో కెమికల్స్ లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ఎన్పీ8912 సన్నరకం లక్షణాలను వివరించారు. ఇది తక్కువ పంట కాలం కలిగి.. కేవలం 115 రోజుల్లో క్రాప్ వస్తుందన్నారు. దిగుబడి కూడా అధికంగా వస్తుందన్నారు. అంతేకాకుండా అన్ని రకాల చీడ పీడలు అగ్గి తెగులు, సుడి దోమను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. ప్రతీ కంకి పొడువు సుమారు 25 సెంటి మీటర్లు కలిగి వుండి.. ప్రతీ కంకిలో సుమారు 350 గింజలు వుంటాయి. తద్వారా రైతులు తక్కువ పంట కాలంలో అధిక దిగుబడులు పొందవచ్చు. ఈ రకం పంట రబీ, ఖరీఫ్ రెండూ సీజన్లకు అనుకూలంగా వుంటుందన్నారు. కాబట్టి ఈ రకం పంటను సాగు చేసి రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

ఇష్టా జూనియర్ కళాశాలలో చుక్కా రామయ్య జన్మదినం



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇష్టా జూనియర్ కళాశాలలో ఐఐటి చుక్కా రామయ్య 100వ జన్మదిన వేడుకలు కన్నుల పండుగలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు, వైస్ ప్రిన్సిపల్ ఇబ్రహీం కళాశాల అధ్యాపకుల బృందం కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐఐటి చుక్కా రామయ్య 100వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన జీవితంలో సాధించిన విషయాలను గుర్తుచేసుకుంటూ మన కళాశాలను ఆయన ఆశయాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ నాటి విద్యార్థులకు మానసిక వత్తిడి లేని విద్యానందించాలన్న ఆయన లక్ష్యం. ఆశయాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి తమ కళాశాల బృందం నిరంతరం పాటు పడుతుందన్నారు.

సీఐగా జీ వినాయక్ రెడ్డి

ఐజి కార్యాలయంలో రిపోర్టు చేసిన సిఐ ప్రవీణ్ రెడ్డి





నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు సీఐగా జీ వినాయక్ రెడ్డి బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ రెడ్డి ఐజీపి మల్టీజోన్ (2)హైదరాబాదుకు రిపోర్టు చేయగా, ఐజిపి మల్టీజోన్ (2)హైదరాబాదు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జీ వినాయక్ రెడ్డి పటాన్‌చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ (ఎస్ హెచ్‌ఓ)గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు డిఎస్పి రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ వినాయక్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. బాధితులు నేరుగా వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
152 మంది లబ్ధిదారులకు రూ.65 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పటాన్ చెరు

ఆపద కాలంలో సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లు, మున్సిపాలిటీలకు చెందిన 152 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.65 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు అందించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రెడ్డి, రాజు, ఐలేష్, జనార్ధన్, సురేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలయంలో అన్న ప్రసాద వితరణ

కార్యక్రమాన్ని ప్రారంభించిన సాహితీ రాము గురుస్వామి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలోని నవరత్నాలయంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని మణికంఠ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాహితీ రాము గురుస్వామి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని శ్రీనవరత్న దేవాలయంలో అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం బుధవారం నుంచి జనవరి 14వ తేదీ వరకు మణికంఠ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్థానిక అయ్యప్ప స్వాములతో పాటు ఇతర గ్రామాల అయ్యప్ప స్వాములు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గురుస్వాములు జయప్రకాశ్, శ్రీశైలం గౌడ్, జనప్రియ రాజు, పరమేశ్వర్ గౌడ్, విశ్వనాథం, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకి బయల్దేరిన శ్రీకాంత రెడ్డి బృందం

నవతెలంగాణ-జహీరాబాద్



ఎంతో భక్తిశ్రద్ధలతో మాలా ధరించి దీక్షలు పాటించిన అయ్యప్ప భక్తులు, జహీరాబాద్ పట్టణం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి బృందం అయ్యప్ప దైవ దర్శనానికి శబరిమలకు తరలి వెళ్లారు. బుధవారం స్థానిక అయ్యప్ప టెంపుల్ నందు ప్రత్యేక ప్రార్థనల అనంతరం వాహనాల్లో శ్రీకాంత్ రెడ్డి బృందం తరలివెళ్లారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా తమ మిత్రబృందంతో కలిసి శబరికి వెళ్లడం ఎంతో ఆనందంగా ఉందని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు భాస్కర్ యాదవ్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-కంది

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల మరమ్మత్తు కారణంగా 21వ తేదిన గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జె.ప్రకాశ్ తెలిపారు. 132/33 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. మండల పరిధిలోని ఆరుట్ల, బేగంపేట్, చిద్రుప, ఎర్దనూరు, బైతోల్, మామిడిపల్లి, కౌలంపేట, తుంకిలగడ్డ తండ, వడ్డెనగూడ కోయగూడ తండా, ఉతర్పల్లి, మక్తా అల్లూరు, కంది, జామ్ జామ్ వెనుక వైపు, విజ్ఞాన్ కాలనీ, గేట్ వే, సాయి కాలనీలలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని పప్రకాశ్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ-పటాన్‌చెరు

నేడు పట్టణంలో విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తము విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు బుధవారం పట్టణ ఏఈ జగదీశ్వరరావు తెలిపారు. 33/11కేవీ పటాన్ చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచివచ్చే 11 కె.వి టౌన్ ఫీడర్ మెయింటెనెన్స్, కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, చెట్లు కొట్టి వేయటం వంటి మరమ్మతులు ఉన్నందున జేపీ కాలనీ రోడ్ నం. 1, 2, 3, 4, 5, నాగులగడ్డ, ఎమ్.జి. రోడ్, ముదిరాజ్ బస్తి, జిహెచ్ఎమ్‌సి కార్యాలయ పరిధి, శ్రీ సాయిరామ్ నగర్ కాలనీ, చైతన్య నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, వేంకటేశ్వర థియేటర్ రోడ్ తదితర కాలనీలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు 33/11కేవీ పటాన్‌చెరు పట్టణ సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ పట్టణ ఫీడర్ (03 గంటలు) విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులందరూ గమనించి ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా గురువారం మధ్యాహ్నం 03:00 గంటల నుంచి సాయంత్రం 05:00 గంటల వరకు, కనుకుంట ఇండస్ట్రియల్ 11/కెవి ఫీడర్ 01.00 నుంచి 05.00 వరకు ఆగ్రోబెల్ 11/కెవి ఫీడర్ 10.00 నుంచి 12.30 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని బొంతపల్లి ఏ.ఈ రవీందర్ తెలిపారు. వినియోగదారులు పారిశ్రామికవేత్తలు విద్యుత్ అంతరాయని కి సహకరించాలని కోరారు

పెరగని పింఛన్

పింఛన్‌దారుల ఎదురుచూపు







- వికలాంగులకు రూ.6 వేలు, ఇతరులకు రూ.4 వేలు..
- ఏడాది గడిచానా పెరగని ఫింఛన్ డబ్బులు
- వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు...
- దీర్ఘకాలిక పేషెంట్లు, వృత్తిదారుల తిప్పలు
- నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు ఆందోళనలు
- ఫింఛన్ పెంచి అమలు చేయాలి: ఎన్‌పీఆర్‌డీ

జిల్లా	లబ్ధిదారులు	పాత ఫింఛన్	పెంచితే
సిద్దిపేట	191185	రూ.41.39 కోట్లు	రూ.79.32 కోట్లు
సంగారెడ్డి	161662	రూ.35.58 కోట్లు	రూ.48.40 కోట్లు
మెదక్	116728	రూ.25.24 కోట్లు	రూ.67.66 కోట్లు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. ప్రజా పాలన పేరిట సంబరాలు జరుపుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్ని అమలు చేశామని చెబుతున్న ప్రభుత్వం ఆసరా ఫింఛన్ల పెంపు విషయాన్ని మాత్రం విస్మరిస్తోందని విపక్షాలు వాపోతున్నాయి. ఫింఛన్‌దారులు సైతం తమ గోస పట్టదా..? అంటూ మండిపడుతున్నారు. వికలాంగులైతే ఫింఛన్ల పెంపు కోసం ఆందోళనలు చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 469575 మందికి వివిధ రకాల ఫింఛన్లు అందుతున్నాయి. వికలాంగులకు రూ.4116, ఇతరులకు రూ.2116 చొప్పున ఫింఛన్లు చెల్లిస్తున్నారు. ఈ మేరకు మూడు జిల్లాల్లో కలిపి నెలకు రూ.102.22 కోట్ల రూపాయల్ని చెల్లించాలి. ఇంత వరకు బాగానే ఉన్నా కొత్తగా ఇస్తామన్న పింఛను కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు.

> ఇతరులపై ఆధారపడే ఫింఛన్‌దారులు సర్కార్ ఇచ్చే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. వికలాంగులకు రూ.6 వేలు, ఇతరులకు రూ.4 వేల ఫింఛన్ ఇస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఇంకా ఫింఛన్ డబ్బులు పెంచకపోయే సరికి దిగాలుగా పడిగాపులు కాస్తున్నారు. పెరిగిన ధరలు, అవసరాల రిత్య పాత ఫింఛన్ డబ్బులు సరిపడకపోవడంతో వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మందులు, ఇతర అవసరాలకు చేతిలో చిల్లిగవ్వలేక అవస్తలు పడుతున్నారు. పాత ఫింఛన్ కూడా సకాలంలో చేతికందట్లేదని పలువురు ఫింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు ఫింఛన్ డబ్బులు పెంచాలని వికలాంగులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారు.

పాత పింఛన్‌కే తిప్పలు

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఫింఛన్ పెంపు కూడా కీలకమైనదిగా ఉంది. సిద్దిపేట జిల్లాలో 191185 మంది లబ్ధిదారులుండగా వీరికి రూ.41.30 కోట్ల మేరకు జమ చేస్తున్నారు. మెదక్ జిల్లాలో 116728 మంది పింఛన్‌దారులకు రూ.25.24 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 161662 మంది లబ్ధిదారులకు రూ.35.58 కోట్లు చెల్లించాలి. అయితే ప్రతి నెల మొదటి వారంలో ఫింఛన్ డబ్బులు అందకపోవడంతో తమ కనీస అవసరాలు కూడా తీరట్లేదని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల ముగింపు, ప్రారంభంలో ఎప్పుడు ఫింఛన్ డబ్బులు పడతాయో అన్న ఆత్రుతతో లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు. ఆలస్యంగా డబ్బులు పడుతుండడంతో మందుగోలీలకు తిప్పలవుతున్నాయంటున్నారు.

ఫింఛన్ పెంచాలని డిమాండ్

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఫింఛన్ డబ్బులు పెంచాలనే డిమాండ్ బలంగా వినిపిస్తుంది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత, బీడీ, కార్మికులు, టేకాదారులు, డయాలసిస్, హెచ్ఐవీ, ఫైలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఫింఛన్ డబ్బుల్ని పెంచాలని కోరుతున్నారు. మూడు జిల్లాల్లో కలిపి వృద్ధులు 164405 మంది, వితంతువులు 174940 మంది, వికలాంగులు 37785 మంది, గీత కార్మికులు 4814 మంది, చేనేత కార్మికులు 3525 మంది, బీడీ కార్మికులు41608 మంది, టేకెదారులు 300 మంది, ఫైలేరియా 3448 మంది, హెచ్ఐవీ 3107 మంది, డయాలసిస్ 339 మంది, ఒంటరి మహిళలు 15304 మంది ఫింఛన్‌దారులున్నారు. జిల్లాల వారిగా క్యాటగిరిగా పరిశీలిస్తే... సిద్దిపేట జిల్లాలో 14237 మంది వికలాంగులున్నారు. వీరికి రూ.6 వేల చొప్పున రూ.8.54 కోట్లు, ఇతరులు 176948 మందికి రూ.4 వేల చొప్పున రూ.70.77 కోట్లు చెల్లించాలి. మెదక్ జిల్లాలో 8558 మంది వికలాంగులకు రూ.6 వేల చొప్పున రూ.5.13 కోట్లు, ఇతరు ఫింఛన్‌దారులు 108174 మందికి రూ.4 వేల చొప్పున రూ.43.26 కోట్లు ఇవ్వాలి. సంగారెడ్డి జిల్లాలో ఉన్న 14990 మంది వికలాంగులకు రూ.6 వేల చొప్పున రూ.8.99 కోట్లు, ఇతర ఫింఛన్‌దారులైన 146672 మందికి రూ.4 వేల చొప్పున రూ.58.66 కోట్ల మేరకు నెల నెలా ప్రభుత్వం చెలించాల్సి ఉంటది.

రోడ్డెక్కిన వికలాంగులు

రూ.6 వేల ఫింఛన్ వెంటనే అమలు చేయాలని, పెండింగ్ ఫింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నిచ్చారు. నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేయనున్నారు. ఈ నెల 20 నుంచి 25 వరకు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు, 25న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు, 28, 29 తేదీల్లో ఎమ్మెల్యేలకు వినతి పత్రాలివ్వడం, 30న ఆర్డీఓ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు చేపట్టే కార్యక్రమాలు చేపట్టనున్నారు. డిసెంబర్ 9 చలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలిపోనున్నారు. ఇప్పటికే ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో వికలాంగులు ఆందోళనలకు సిద్ధమయ్యారు. బీడీ కార్మికులు, చేనేత, గీత కార్మికులు సైతం రూ.6 వేల ఫింఛన్ పెంచాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు, అధ్యక్షులు ఎం.బస్వరాజు కోరారు. డయాలసిస్, ఫైలేరియా, హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులు నిత్యం మందులు వాడుతారు. ఫింఛన్ డబ్బులు సరిపడక మందులు కొనలేక తిప్పలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీపీ, షుగర్, కీళ్ల నొప్పుల వంటి సమస్యలతో వృద్ధులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. తమ వాళ్ల నుంచి సహాయం అందని ఒంటరి మహిళలు, వికలాంగులు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న మందులు, ఇతర వస్తువుల ధరల వల్ల తమకు ప్రభుత్వం ఇస్తున్న రూ.4 వేల ఫింఛన్ దేనికీ సరిపోవట్లేదని వాపోతున్నారు.

వికలాంగుల ఫింఛన్ రూ.6 వేలు ఇవ్వాలి

: ఎం. అడివయ్య, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి



వికలాంగుల ఫింఛన్ రూ.6 వేలు చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న ఆసరా ఫింఛన్లు కూడా మంజూరు చేయాలి. ఈ రెండు డిమాండ్లలో ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారిగా ఉద్యమం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. ఎన్నికల ముందు వికలాంగుల ఫింఛన్ రూ.6 వేలు, ఇతరుల ఫింఛన్ రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్‌రెడ్డి సీఎం అయ్యి ఏడాది కావస్తున్నా ఎందుకు పెంచట్లేదో చెప్పాలి. ఫింఛన్ డబ్బుల పెంపు కోసం 44 లక్షల మంది లబ్ధిదారులు, కొత్త ఫింఛన్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదరు చూస్తున్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేకంగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం 34 జీవోను ఇచ్చిందని, ఈ ప్రభుత్వం ఎందుకు అమలు చేయట్లేదో అర్థం కావట్లేదు. తీవ్ర వైకల్యంతో ఇబ్బంది పడుతున్న వాళ్లకు రూ.25 వేల ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ డిమాండ్ చేస్తుంది. ఉచిత బస్‌పాస్ సదుపాయం కల్పించాలి.

నాసా ప్రాంతీయ కన్వెన్షన్‌లో ప్రతిభచాటిన గీతం విద్యార్థిని

రైటింగ్ ఆర్కిటెక్చర్' పోటీలో ప్రత్యేక అవార్డు





నవతెలంగాణ-పటాన్‌చెరు

నాసా 67వ ప్రాంతీయ కన్వెన్షన్-లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ రెండో ఏడాది విద్యార్థిని రేష్మిక 'రైటింగ్ ఆర్కిటెక్చర్' పోటీలో ప్రత్యేక ప్రస్తావన అవార్డును అందుకుని, ఓ ప్రతిష్టాత్మక వేదికలో తన ప్రతిభను చాటినట్టు ఇన్‌చార్జి డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా బుధవారం వెల్లడించారు. ఈ ఘనత గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌కు ఓ అద్భుత క్షణమని, ఈ ప్రశంసలు గీతంలోని ఉన్నత విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తూ నిర్మాణ ఆలోచనలను విమర్శనాత్మకంగా విశ్లేషించి, సమర్థవంతంగా వెల్లడించడంలో రేష్మిక అసాధారణ సామర్థ్యాన్ని చాటిచెప్పిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అరోరాస్ డిజైన్ అకాడమీలో ఇటీవల జరిగిన 67వ నాసా ప్రాంతీయ కన్వెన్షన్‌లో దాదాపు 25 మంది మొదటి, రెండో ఏడాది గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు పాల్గొన్నట్టు ఆయన తెలియజేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం, భారతదేశం అంతటా ఉన్న ఔత్సాహిక ఆర్కిటెక్ట్‌లను ఒకచోట చేర్చి, వారిలోని సృజనాత్మకత, ఆవిష్కరణ, సహకారం కోసం ఒక క్రియాశీల వేదికను అందించిందన్నారు. ఇందులో భాగంగా, వివిధ రకాల వర్క్ షాపులు, పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయగా, విద్యార్థులంతా వాటిలో చురుకుగా పాల్గొని, ఆర్కిటెక్చర్ రంగంలో వారి అంకితభావాన్ని, క్రమశిక్షణతో నేర్చుకుని ఎదగడానికి ఉపకరించాయని ఆయన తెలిపారు. నాసా కన్వెన్షన్ విద్యార్థులకు అమూల్యమైన అభ్యాస అనుభవంగా నిరూపించబడడంతో పాటు నిర్మాణ పద్ధతులను అన్వేషించడానికి, కొత్త దృక్కోణాలను పొందే అవకాశాన్ని వారికి కల్పించిందని బందన్ కుమార్ మిశ్రా అభిప్రాయపడ్డారు. వర్క్ షాపులు, పోటీలకు అతీతంగా, ఈ కార్యక్రమం వివిధ సంస్థల సహచరుల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను పెంపొందించిందని, తరువాతి తరం వాస్తుశిల్పులలో స్నేహభావాన్ని, సహకార అభ్యాసాన్ని పోత్సహించినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం విద్యార్థులను అధ్యాపకురాలు శ్రుతి గావాలి సమన్వయం చేశారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ఓసిడి వ్యాధిని తట్టుకోలేకనే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్
విద్యార్థిని పరిస్థితి నిలకడ.. తల్లిదండ్రులకు అప్పగింత
కళాశాలను సందర్శించిన ఏసిపి, సీఐ
సురభి కళాశాలను సందర్శిస్తున్న ఏసీపీ త్రీటౌన్ సీఐ



నవతెలంగాణ-సిద్ది పేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి మెడికల్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న ఏసీపీ మధు, 3 టౌన్ సిఐ విద్యాసాగర్ బుధవారం కళాశాలను సందర్శించారు. తాము పరిశీలనలో తెలుసుకున్న వివరాలను మీడియాకు వివరించారు. ఏసీపీ, త్రీ టౌన్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ ప్రాంతానికి చెందిన విద్యార్థిని గత ఏడు సంవత్సరాలుగా ఓసిడి వ్యాధితో బాధపడుతూ మందులు వాడుతుంది. ఈ క్రమంలోనే మెడికల్‌లో సీటు రావడంతో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో గత ఐదు రోజుల కిందట చేరింది. కానీ ఇక్కడ చేరడం తనకు ఇష్టం లేకపోవడం, తల్లిదండ్రుల వద్దకు ఎలాగైనా వెళ్లాలనే ఆలోచనతో శనివారం సూసైడ్ నోటు రాసి ఆదివారం ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. అక్కడ లభించిన సూసైడ్ నోట్లో తాను గత కొంతకాలంగా ఓసిడి వ్యాధితో బాధపడుతున్నానని, మందులు వాడినా వ్యాధి ప్రభావం తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంటున్నానని రాసి ఉందని పోలీసులు తెలిపారు. కాగా ఆదివారం ఉదయం హాస్టల్ భవనం రెండవ అంతస్తు నుంచి కిందికి దూకిన విద్యార్థినిని సహచర విద్యార్థులు, కళాశాల యాజమాన్యం గమనించి ప్రథమ చికిత్స నిర్వహించి తల్లిదండ్రులను పిలిపించి అప్పజెప్పినట్లు తెలిసింది. ప్రస్తుతానికి విద్యార్థిని హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని, ఆరోగ్యం నిలకడగానే ఉందని విద్యార్థిని తల్లిదండ్రులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయమై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

అక్రమ రోడ్డు ఆపాలంటూ మెదక్ ఎంపీకి వినతి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని 1002 సర్వేనెంబర్ భూమిలో 100 ఫీట్ల అక్రమ రోడ్డు నిర్మాణం వ్యవహారం పై మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు జిన్నారం గ్రామస్తులు బుధవారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా బీజేపీ నేత వంగేటి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ యువనేత బుర్రెడ్డి రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత లక్కి రెడ్డి, నరసింహారెడ్డి తదితరులతో కలిసి గ్రామస్తులు ఎంపీకి ఈ అంశంపై ఓ వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే స్థానికంగా రెవిన్యూ అధికారులకు పలమార్లు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదిలాఉంటే స్థానికంగా జిన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపం నుంచి 100 ఫీట్ల రోడ్డు ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్నారనే విషయమై గ్రామస్తుల ద్వారా నిరసన వ్యక్తం చేసినా, అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కాగా వెంటనే ఎంపీ రఘునందన్ రావు స్పందిస్తూ రెవెన్యూ ఇతర అధికార వర్గాలతో సమస్యపై వెంటనే స్పందించాలని ఫోన్ ద్వారా మాట్లాడినట్లు జిల్లా బీజేపీ నేత వంగటి ప్రతాపరెడ్డి తెలిపారు. అలాగే అక్రమ రోడ్డు వ్యవహారంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఎంపీ రఘునందన్ రావు గ్రామస్తులకు హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు దోమడుగు రమేష్, బండి మహేందర్ గౌడ్, పూడూరు సుధాకర్, ఎల్లన్న గారి వెంకటేష్, జిన్నారం, పెద్దమ్మ గూడెం, నర్రిగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

సింగూరు జలాలు తాగు, సాగుకు ఇవ్వాలి

సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి
విరివిగా విరాళాలు ఇవ్వండి
సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-కొండాపూర్

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐఎం రాష్ట్ర నాలుగవ మహాసభలు జయప్రదం చేయాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. కొండాపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ఇంటింటికి సీపీఐఎం పేరుతో ప్రజల వద్ద నుంచి బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న సీపీఐఎం రాష్ట్ర మహాసభలను మొదటి సారి సంగారెడ్డిలో జరగనున్నాయని అన్నారు. మహాసభలను విజయవంతం చేయడం కోసం సంగారెడ్డి జిల్లా ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సింగూర్ జలాలు తాగుకు, సాగుకు జిల్లాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగూరు జలాల సాధన కోసం సీపీఐఎం పోరాటం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లాలో సింగూరు జలాలు సాగుకు ఇవ్వకపోవడం వలన వలసలు పెరిగాయన్నారు. పత్తికి మద్దతు ధర ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు వెంటనే ప్రారంభించాలన్నారు. మండలంలో అసైన్మెంట్ భూములకు పట్టా సర్టిఫికెట్లు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నరసింహులు, మండల కార్యదర్శి కే.రాజయ్య, మండల నాయకులు బాబురావు, ప్రవీణ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసి కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి
సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి



నవతెలంగాణ-సిద్ధిపేట అర్బన్

2019 డిశంబర్ నుంచి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని, తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్, ఎస్ఆర్బిఎస్, ఎస్బిటి ట్రస్టుకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సిద్దిపేట డిపో ముందు ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు విధించిందన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు, డిపో మేనేజరు నుంచి పై వరకు తమ ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని, కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తయినా ఇంత వరకు ఆ హామీని అమలు చేయలేదు. పైగా గత ప్రభుత్వం నియమించిన వెల్ఫేర్ కమిటీలను కొత్త వారితో నియమించాలని ఆర్టీసీని ఆదేశించడం ద్వారా ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసే ఉద్దేశ్యం తమకు లేదనే చెప్పకనే చెప్పిందన్నారు. 11 నెలలు గడిచిన రవాణ మంత్రి కానీ, ఆర్టీసీ యమాజన్యం కానీ ఒక్క సారి కూడా సమావేశం నిర్వహించలేదన్నారు. 2017 వేతన పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేశారు. ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాల అనుభవాలను, అభిప్రాయాలను తీసుకోవడం లేదు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం అనేది పాలకుల బిక్షకాదని, కొన్ని పదుల సంవత్సరాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కు అన్నారు. ఈ ట్రేడ్ యాక్ట్-1926. రాజ్యంగం పైన ప్రమాణం చేసిన పాలకులు ఆ రాజ్యంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం, యూనియన్ కార్యకర్తలపై రాష్ట్ర ప్రజల ప్రజాతంత్ర హక్కులను కూడా హరించే ప్రమాదం వుందన్నారు. అందుకనే ఆర్టీసీ కార్మికులకు అండగా రాష్ట్ర కార్మిక వర్గం నిలబడాలని సీఐటీయూ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి జాలీగాపు శిరీష సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు మండల భాస్కర్, జిల్లా నాయకులు చిట్యూరి సుధాకర్, ప్రభాకర్, శ్రావణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శంభునికుంటను సుందరీకరించాలి

వ్యర్థ పదార్థాలను, గుర్రపు డెక్కను తొలగించాలి
దుర్వాసన నుంచి ప్రజలను కాపాడాలి
డ్రైనేజీ నీటిని కుంటలో కలవకుండా చూడాలి
సీపీఐఎం ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

నవతెలంగాణ-అమీన్ పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న శంభునికుంటను సుందరీకరించాలని సీపీఐఎం సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు శుద్ధిగా లేకపోవడంతో దుర్వాసన వస్తుందని, మురికితో దోమలు ఇతర క్రిమి కీటకాలు రావడంతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గణపతి ఉత్సవాల సందర్భంగా చెరువులో నిమజ్జనం చేసిన వ్యర్థపదార్థాలను తొలగించకపోవడం మూలంగా పెద్ద ఎత్తున చెరువు కూడుకు పోతుందన్నారు. గుర్రపు డెక్క మూలంగా దోమలు చేరి దుర్వాసన వస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ ఇతర వ్యర్థ పదార్థాలు కుంట నిండా నిండిపోయాయని వాటిని వెంటనే తొలగించి కుంటను సుందరీకరించాలని, మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీపీఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న పలువురు ప్రముఖులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్లో యువజన యూత్ కాంగ్రెస్ నాయకులు అశ్విన్ పటేల్ తమ్ముని వివాహ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఐ డి సి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ , పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఉజ్వల రెడ్డి , ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ సిద్దనా పటేల్ , కౌన్సిలర్ లు సతీష్, మోతిరం, రాములు నేత, జహంగీర్, ఎంపీటీసీ జమీల్, ఎంపీటీసీ హఫీజ్, బర్కత్ యువనాయకులు బిజీ సందీప్, గోవర్ధన్ రెడ్డి ,నవీద్, సామీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకతీతంగా సమగ్ర సర్వే చేపట్టాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



సమస్యలకతీతంగా సమగ్ర సర్వేను కొనసాగిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సమన్వయంతో సహనంతో సర్వే నమోదును పూర్తిచేయాలని ఎంపీడీవో శశి ప్రభ చెప్పారు. బుధవారం మండలంలోని షాద్‌నగర్ అలియాస్ గట్టుపల్లిలో కొనసాగుతున్న సమగ్ర సర్వేను పరిశీలించారు. గ్రామాలలో ఎవరైనా లేకుంటే వారికి వారి కుటుంబీకుల ద్వారా లేదా సంబంధిత గ్రామ కార్యదర్శితో లేదా ఫోన్ నెంబర్ తీసుకొని ఎట్టకేలకు వారికి సమాచారాన్ని తెలియపరచి ఫారాలను పూర్తి చేసుకోవాలన్నారు. రోజు ఇండ్ల వద్దకు తిరుగుతున్నప్పటికీ డోర్ లాక్ చేయడంతో అదే సాకుగా చేసుకుని లేరని చెప్పకూడదన్నారు. ఎవరికిచ్చిన టార్గెట్‌ను వారు పూర్తి చేయాల్సిందేనని, సమగ్ర సర్వేలో ఏమాత్రం తప్పొప్పులు జరిగినా ఎన్యూమరేటర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆమె వెంట ఎంపీ ఓ ఖాజా నజీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శి ఎన్యూమ రేటర్లు గ్రామస్తులు ఉన్నారు.

వెంచర్‌కు అడ్డంగా ఉన్నాయని.. పచ్చని చెట్ల తొలగింపు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని గోవింద్పూర్ నుంచి పర్వతాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై రోడ్డు కిరువైపులా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గతంలో చెట్లను పెంచిన సంగతి తెలిసిందే. ఈ చెట్లు ఏపుగా పెరిగి గ్రామానికి పచ్చ తోరణంలా మారాయి. ఆయా గ్రామాల పరిధిలో వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్న రియల్ వ్యాపారస్తులు జెసిబిలను పెట్టి మొత్తం చెట్లను తొలగించడం చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని హరితహారం కింద ఉపాధి హామీ నిధులతో రోడ్డు కిరువైపులా చెట్లను పెంచిన విషయం తెలిసిందే. నాడు అట్టి చెట్లను నాటిన నాటి నుంచి పెద్దగా అయ్యేంతవరకు ఎంపీడీవోల సమక్షంలో రోజువారీగా ప్రతి గ్రామంలో పర్యటనలు చేసి చెట్ల సంరక్షణ ఉపాధి హామీ కార్మికులకు ఇచ్చారు. కానీ ప్రభుత్వం మారిన వెంటనే ప్రయోగాలు మారిన విధంగా ప్రస్తుతం గ్రామాలకు వెళ్లే పచ్చ తోరణం లాంటి చెట్లను వెంచర్ల నిర్వాహకులు తొలగించడం వారి పట్ల అధికారులు మెతక వైఖరి అవలంబించడం చర్చనీయాంశంగా మారింది. చెట్ల పెంపకానికి కొన్ని లక్షల రూపాయలను వెచ్చించి, వాటిని తొలగించడం పట్ల గ్రామానికి చెందిన పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చెట్లను తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అధికారుల నిర్లక్ష్యం వల్లే చెట్ల తొలగింపు

గోవింద్పూర్ మాజీ సర్పంచ్ రాజు

తమ గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఎంతో కష్టపడి నాడు చెట్లను నాటితే నేడు ఎవరికి సమాచారం ఇవ్వకుండా వెంచర్‌ల నిర్వాహకులు రాత్రికి రాత్రి చెట్లను తొలగించడం హేయమైన చర్య అని గోవింద్పూర్ మాజీ సర్పంచ్ రాజు అన్నారు.

రాష్ట్ర ప్రిన్సిపల్స్ సంఘం మహిళా కార్యదర్శిగా రజిత



నవతెలంగాణ-జోగిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్‌ల సంఘం మహిళా కార్యదర్శిగా జోగిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. రజిత ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఆధ్వర్యంలో ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. పూల మొక్కను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, విఠల్, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, మల్లేశం, జక్కుల మల్లేశం, రాజ్ కుమార్, అనిత, శశికళ, ప్రసన్న, రషీద్, గౌస్, నర్సింలు, బాల్ రాజు తదితరులు పాల్గన్నారు.

మాతవాడల్లో నూతన దేవాలయ నిర్మాణం

- రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ.....
- సొంత నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టిన మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

మాతవాడల్లో నూతన దేవాలయం నిర్మాణం చేపట్టి వేద బ్రాహ్మణోత్తములచే రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సుమారు తాను నిర్వహించిన ఎంపిటిసి పదవి కాలంలో నల్లవల్లి, కొత్తపల్లి, నాగిరెడ్డి, గూడెం గ్రామాలలో ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు ఎన్నో ఆలయాలు కూడా నిర్మాణం చేపట్టి ఆయా దేవాలయాలను ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపట్టామన్నారు. దాంట్లో భాగంగా గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలో నూతన దేవాలయ నిర్మాణాన్ని చేపట్టి ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేశారు అనంతరం అన్నసంతార్పణ కార్యక్రమం నిర్వహించి మహిళలు భక్తులు గ్రామస్తులంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దోమడుగు శంకర్, గడ్డం హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, దయానంద్, తాజా మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

జిన్నారం సీఐగా నయీమోద్దీన్



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నయీమోద్దీన్ నియామకమయ్యారు. ఇక్కడ పనిచేసిన సుధీర్ కుమార్ బదిలీపై వెళ్లారు. నూతన సీఐగా నయీమోద్దీన్ బాధ్యతలు స్వీకరించారు.

లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భారణ

- పాడి రైతులకు లాభదాయకం
- పశు వైద్యులు సునీల్ దత్



నవతెలంగాణ-జహీరాబాద్

లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భాదరణతో పాడి రైతులకు ఎంతో లాభం చేకూరుతుందని డాక్టర్ సునీల్ దత్ అన్నారు. బుధవారం మొగడంపల్లి మండల పరిధిలోని మిర్జంపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ , డి డి.స్ . కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొగడంపల్లి మండల పశు వైద్యధికారి డా. సునీల్ దత్ మాట్లాడుతూ లింగ నిర్ధారిత విర్యం వల్ల ఆడ దూడలు పుట్టేలా చేసి పాడి రైతులు ఆదాయం పొందాలన్నారు. గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని ఝరాసంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్తవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలని, అందుకోసం పోషకాలు గల మేత దానా , మినరల్ మిక్చర్ పశువులకు అందించాలన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్రిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ చేసారు. పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజయ్య గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య ఓ ఎస్ శంకర్ అరుణ్ కపిల్, గోపాలమిత్రలు రమేష్, శ్రీకాంత్ శ్రీనివాస్ పాడి రైతులు , మాజీ సర్పంచ్‌లు గోపాల్, నారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలో గురుకుల విద్యార్థుల ప్రతిభ



- ప్రిన్సిపాల్ ఎల్. రాములు

నవతెలంగాణ-జహీరాబాద్

జాతీయస్థాయి చిత్రలేఖనం పోటీల్లో న్యాల్‌కల్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు చిత్రకళ ఉపాధ్యాయుడు శివప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ న్యాల్కల్ మండలానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, దిగ్వాల్ కళాశాల బాలురకు చెందిన 53 మంది విద్యార్థులు జాతీయ స్థాయి చిత్రకళా పోటీల్లో 53 బహుమతులు సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. జాతీయ స్థాయిలో ఈ పోటీలు రంగోత్సవ్ ముంబై వారు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థుల్లో కే .సాయి తేజ 9/బి కి ద్వితీయ బహుమతి రాగా, జే. ప్రభాస్7/బి కి 4వ బహుమతి వచ్చిందన్నారు. యు. మాణిక్ ప్రభు 6/ఏ, కే. విన్ను ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసికి ఆర్ట్ మెరిట్ అవార్డులు, ఇంకా అనేక బహుమతులను విద్యార్థులలో 20 బంగారు పతకాలు, 15 కాంస్య పతకాలు, 10 రజిత పథకాలు, 4 కన్సోలేషన్ బహుమతులు సాధించారని తెలిపారు. వివిధ అంశాలు గ్రీటింగ్ కార్డ్ మేకింగ్, టాటూ మేకింగ్, హ్యాండ్ రైటింగ్, కార్టూన్ మేకింగ్, స్కెచింగ్, ఫోటోగ్రఫీ అంశాలలో పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎల్.రాములు పాటు వైస్ ప్రిన్సిపాల్ చింతాల్ భూపాల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం ఈ బహుమతులను అందజేశారు. ప్రిన్సిపాల్ ఎల్ .రాములుకు రిమార్కబుల్ కాంట్రిబ్యూషన్ ఆర్ట్ అండ్ ఎడ్యుకేషన్ అవార్డు, ఆర్ట్ టీచర్ ఎంపి శ్రీపాద్‌లు కళా రత్న అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం చేసిన నాయకులు

నవతెలంగాణ-మనూర్



మనూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై కోటేశ్వరరావును మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె దెగంబర్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డిలు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మెటల్‌కుంటలో వ్యవసాయ విద్యార్థుల పరిశోధనలు





నవతెలంగాణ-జహీరాబాద్

శీతాకాలంలో కూరగాయలు పండించే రైతులు మెలకువలను పాటిస్తే అధిక ఉత్పత్తి సాధ్యమని డిడిఎస్, కె వి కె శాస్త్రవేత్త శైలజ అన్నారు. బుధవారం మెటల్ కుంట గ్రామంలో డిడి ఎస్ కే వి కే శాస్త్రవేత్తలు శిక్షణ కార్యక్రమం, క్షేత్ర సందర్శన, మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు శాస్త్రవేత్తలతో మమేకమై పిఆర్ఏ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా కెవికె శాస్త్రవేత్తలు శీతాకాలంలో పండించే కూరగాయలపైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త శైలజ కూరగాయలు, పసుపు, అల్లం, పండ్ల తోటలు, పూల తోటలకు రబీలో వేసుకునే పంటలకు మెలకువలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి ప్రియాంక మాట్లాడుతూ కేవీకే లో మట్టి పరీక్షలు ఉచితంగా చేయబడతాయని, అలాగే వర్మీ కంపోస్టు పెంట ఎరువు లభిస్తాయని వ్యవసాయ, ఉద్యాన వాణిజ్య పంటలకు కావలసిన సలహాలు సూచనలు శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకోవచ్చని తెలిపారు. అలానే చిరుధాన్యాల సాగు వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంతో పాటుగా మల్లారెడ్డి వ్యవసాయ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థినులు పి ఆర్ ఏ చేసి రైతులతో మమేకమై వ్యవసాయ , పాడి పరిశ్రమకు సంబంధించిన స్థితిగతులు సమస్యల గురించి రైతులతో చర్చించి వారి గ్రామాన్ని పటాల రూపంలో చిత్రీకరించి రైతులకు వివరించారు. అనంతరం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తీర్ణ అధికారితో కూడి రైతులు శ్రీనివాసరెడ్డి పసుపు పంటను పరిశీలించి వేరు పురుగు సమస్యను గుర్తించి తగు సలహాలు సూచనలు చేశారు. ఈ పురుగు రావడం ద్వారా పంట నాశనం అవుతుందని అది రాకుండా ఉండడానికి విత్తన శుద్ధి ఖచ్చితంగా చేసుకోవాలని శైలజ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సుచరిత శరణ్య తదితరులు, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ సాయి ప్రియాంక, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మాధవి, రైతులు షరీఫ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం

- నిలదీసిన ఆనంద్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

బొల్లారం ప్రధాన రహదారి హనుమాన్ టెంపుల్ వద్ద రోడ్డు తవ్వి సుమారు 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని బొల్లారం బీజేపీ అధ్యక్షులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ కమిషనర్ తన దృష్టిలో లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఆ రోడ్డు బొల్లారం ప్రధాన రహదారి అలాంటి రోడ్డు తవ్వి వదిలేసారని తెలిపారు. ఈ దారి మీదుగా కొన్ని వేల మంది ప్రయాణాలు సాగిస్తారని తెలిసి కూడా రోడ్డు నిర్మాణం గురించి బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారుని ఫోన్‌లో సంప్రదించగా ఆమె ఆ రోడ్డు నిర్మాణం గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆనంద్ కృష్ణారెడ్డి ఆరోపించారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనుల గురించి కమీషనర్‌కు సరైన అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్టకరమన్నారు. అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని అనడానికి సాక్ష్యంగా ఈ రోడ్డు నిర్మాణం సజీవ సాక్ష్యమన్నారు. ఇప్పటికైనా కమీషనర్, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, లేని పక్షంలో అధికారుల నిర్లక్ష్య తీరుపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులతో న్యాయాన్ని నిర్బంధించలేరు

నవతెలంగాణ-వట్‌పల్లి



వికారాబాద్ జిల్లాలోని ఫార్మా కంపెనీ బాధితులను పరామర్శించేందుకు వెళుతున్నారన్న సమాచారంతో ముందస్తుగానే బుధవారం తెల్లవారుజామున గిరిజనులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు ఈ సందర్భంగా అందోల్ డివిజన్ వికలాంగుల సంఘం అధ్యక్షుడు సుభాష్ రాథోడ్ మంచిర్యాల తండా మాజీ సర్పంచ్ దీప్లా నాయక్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా అన్యాయం జరుగుతుందని తెలిసినప్పుడు ప్రజాస్వామ్య బద్దంగానే నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు నిరాహార దీక్షలు, రాస్తారోకోలు చేపట్టేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు అయితే రాజ్యాంగబద్ధంగానే లగచర్ల బాధితులకు మద్దతుగా చలో లగచర్ల ముట్టడిని విజయవంతం చేసేందుకు వెళ్లకుండా ఉగ్రవాదులను నక్సలైట్లను అదుపులోనికి తీసుకున్నట్లు తీసుకొని రాత్రికి రాత్రి స్టేషన్లకు తరలించి నిర్బంధించడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని, పోలీసుల తీరుపై గిరిజనులు ఆ సహనం వ్యక్తపరిచారు పోలీసుల సూచన మేరకు లగచర్లకు వెళ్ళమని పోలీసులకు విన్నవించుకుంటున్నప్పటికీ హంతకులను తరలించినట్లు తరలించడం పోలీసులది హేయమైన చర్య అన్నారు నిర్బంధాలతో న్యాయాన్ని దాచిపెట్టలేరని లగచర్ల, పులి కుంట, హకీంపేట, పోలేపల్లి రోటిబండ తండావాసులకు న్యాయం జరిగే విధంగా గిరిజనులను చైతన్యవంతం చేసి ఫార్మా కంపెనీని నిర్మించకుండా మరో ఉద్యమాన్ని లేవనెత్తుతామన్నారు తమ అరెస్టులతో తమ కుటుంబాలలో భయభ్రాంతులు నెలకొన్నాయన్నారు. బుధవారం 10 గంటలు దాటిన తర్వాతనే మమ్ములను వదిలిపెట్టడంతో తమ కుటుంబాల ఊపిరి పీల్చుకున్నాయన్నారు. అరెస్టు అయిన వారిలో పలు తాండాలకు చెందినవారు ఉన్నారు.

150 మందికి కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ-వట్‌పల్లి



సామాజిక సేవలు చేపట్టడమే లైన్స్ క్లబ్ లక్ష్యమని, అందుకే నిరుపేదలకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవడం కోసమే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ రవీందర్ గౌడ్ డాక్టర్ అనంతరెడ్డిలు తెలిపారు బుధవారం మండల కేంద్రంలో గురుకృప ఆసుపత్రి వద్ద లైన్స్ క్లబ్ హైదరాబాద్ సనత్ నగర్ సహకారముతో జోగిపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శుక్ల శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కంటి వైద్యులు డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదరించి, పరిస్థితులకనుగుణంగా సహాయ సహకారాలను చేపట్టడంలోనే నిజమైన ఆనందం ఉన్నదన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్లనే కొందరు కంటి చూపు పట్ల నిర్లక్ష్యం చేసి చూపు కోల్పోవడం జరుగుతుందన్నారు ఆర్థికంగా ఉన్నప్పటికీ కొందరు ఇతరుల సహకారం కోరవడడంతో వైద్యానికి నోచుకోక అట్లే కంటి మబ్బులతో బాధపడుతున్న వారు చాలామంది ఉన్నారన్నారు. అటువంటి వారికి కండ్లలో వెలుగులు నింపడానికే తాను కృషి చేస్తున్ననన్నారు ఉదయం మొదలుకొని ఒంటిగంట వరకు నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి భారీ స్పందన రావడంతో ఆయన సంతృప్తి వ్యక్తపరిచారు. 300 మందికి పరీక్షలు నిర్వహించగా 150 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసి 17 మందికి బోధనలోని నేత్రాలయానికి ఆపరేషన్ నిమిత్తం తరలించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ కోటిరెడ్డి. ఎన్విరాన్మెంట్ చైర్మన్ రంజిత్ రెడ్డి, సెక్రటరీ సనత్ నగర్ లైన్స్ క్లబ్ కో కన్వీనర్ పెద్దన్న, ప్రోగ్రాం అధికారి మహినోదిన్ మొహీనొద్దీన్, అధ్యక్షుడు కిషన్ రావు, సెక్రటరీ సిద్దేశ్వర్, ట్రెజరర్ వైద్య సాగర్ క్లబ్ సభ్యులు దిగంబరావ్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో సాగుకు మిషన్ భగీరథ నీళ్లు

- పైపులు పగిలి నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- కలుషిత నీళ్లే పైపుల్లో సరఫరా



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణ ప్రజలకు తాగునీటికి సరఫరా చేస్తున్న మిషన్ భగీరథ పైప్లైన్ రహమత్ నగర్ ఫిల్టర్ బెడ్ నుంచి పట్టణం వరకు ఆరు చోట్ల పగిలిపోవడంతో నెలల తరబడి నీళ్లు మొత్తం రోడ్లపై వ్యవసాయ పొలాల్లోకి వెళుతున్నాయి. అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరు కూడా పట్టించుకోవడంలేదని రహమత్ నగర్ వాసులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కు వెళ్లి ఫోటోలతో సహా చూపించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. తాగునీటిలో పైపులు డామేజ్ కావడంతో పలుచోట్ల వెంచర్ నిర్వాహకులు పగిలిన పైపులపై టిప్పర్ల సహాయంతో మట్టి పోసి వాటిపై నుంచే వాహనాలు తోలడంతో కలుషిత నీళ్లు పైపుల్లోకి వెళుతున్నాయని, ఈ కలుషిత నీళ్లే ప్రజలకు తాగుకు చేరుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుచోట్ల కొన్ని నెలల నుంచి పైపులు పగిలిపోయి వ్యవసాయ పొలాల్లోకి నీళ్లు వెళుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జహీరాబాద్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి మిషన్ భగీరథ నీటి సరఫరా లీకేజీలను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ కమిషనర్ వివరణ

ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర రావుకు వివరణ కోరగా పైపులు పగిలిన విషయం వాస్తవమేనని, తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ పైపుల మరమ్మతు మున్సిపల్ శాఖ నుంచి చేపట్టాలా లేక పైపులు వేసిన కంపెనీ వాళ్ళు చేస్తారా అన్న విషయంపై చర్చిస్తున్నామని తెలిపారు.

శిథిలావస్థలో చీకుర్తి పాఠశాల భవనం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చీకుర్తి పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. 144 మంది విద్యార్థులు చదువుకుంటున్న ఈ పాఠశాలలో.. కనీస సౌకర్యాలు లేకపో వడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపి వేయడంతో.. పాఠశాల భవనం రైలింగ్ ప్రమాదకరంగా మారింది. అంతేకాకుండా పాఠశాల బాలికలకు కనీస సౌకర్యాలు, టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని వారి తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బాగు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వై.నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం అన్నారు. బుధవారం ఝరాసంఘం మండలం తుమ్మన్ పల్లి గ్రామంలో యం.పి.నవాజ్ రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శంకర్, నందప్ప పాటిల్, యం.జైపాల్, శివరాజ్, దస్తగిరి, చెంగల్ జైపాల్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలం అబ్బేందా గ్రామానికి చెందిన నవీన్ కుమార్‌కు మంజూరైన రూ.42,000/- ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను యువనేత సాగర్ షేట్కార్ అందచేశారు. భూపాల్, రమేష్ తదితరులు ఉన్నారు.

వట్‌పల్లి ఠాణా నుంచి ఇద్దరు బదిలీ

నవతెలంగాణ-వట్‌పల్లి

వట్పల్లి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు పోలీస్ అధికారులు బదిలీ అయినట్లు ఉత్తర్వులు వెలబడ్డాయి. అహ్మద్ హుస్సేన్ ఏఎస్ఐ హత్నూర పోలీస్ స్టేషన్‌కు, సుందర్ రాజ్ నాగలిగిద్ద స్టేషన్‌కు బదిలీపై వెళ్ళనున్నారు. అహ్మద్ హుస్సేన్ ఉత్తర్వులు వెలువడిన వెంటనే రిలీవ్ కాగా, సుందర్ రాజు సెలవులో ఉండడంతో తదుపరి రిలీవ్ అయ్యే అవకాశం ఉన్నది. బదిలీ అయిన వారి స్థానాల్లో ఉన్నత అధికారులు ఎవరిని కూడా నియమించలేదని సమాచారం. వట్పల్లి పోలీస్ స్టేషన్లో ముందే సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ ఉన్న కొందరితోనే విధులను నెట్టుకొస్తున్నారు. తక్కువ మంది ఉన్నప్పటికీ బదిలీపై వెళుతున్నారే తప్ప వారి స్థానాలు మాత్రం భర్తీ కాకపోవడం గమనార్హం.

ఘనంగా 13వ మహాపడిపూజ

వెయ్యిమందికి పైగా స్వాములు హాజరు

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గ్రీన్ మెడోస్ కాలనీలోని మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహాగౌడ్ నివాసంలో 13వ అయ్యప్పస్వామి మహాపడి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మాట్లాడారు. అయ్యప్ప మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుందన్నారు. మహాపడిపూజ కార్యక్రమానికి వెయ్యి మందికి పైగా స్వాములు హాజరయ్యారు. అరుణ్ గురుస్వామి ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో బీరంగూడ మారుమోగింది. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, ఉమారాణి దంపతులు, కన్నెస్వామి నందారం సందీప్ గౌడ్, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలులో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు, అవినీతికి తావు లేకుండా కొనుగోలు చేస్తున్నామని ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి అన్నారు.. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రైతుల దగ్గర నుండి వడ్లు ప్రతి గింజ కొనేటట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు 7, 8 కిలోలు తరుగు తీసుకున్నారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వడ్ల గింజ కొనేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామన్నారు. రెండు లక్షల క్వింటాళ్లు పైచిలుకు వడ్లు కొనుగోలు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజ రెడ్డి అనుదీప్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

25, 26 న ఓటు నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ పట్టణంలో టీచర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఈ నెల 25 26 తేదీలలో ఓటు నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని ఆర్డీవో ఎస్ అశోక చక్రవర్తి అన్నారు. బుధవారం రాజకీయ పార్టీల సమావేశం నారాయణ్‌ఖేడ్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.అశోక్ చక్రవర్తి సమక్షంలో వివిధ రాజకీయ పార్టీలా ప్రతినిధులతో రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ ఎస్ఎస్ఆర్ - 2025 దృష్ట్యా తేదీలలో 23, 24న నవంబర్ (శనివారం, ఆదివారం) నాడు బిఎల్‌వోల ద్వారా "ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం" వారి వారి పోలింగ్ కేంద్రాల పరిధిలో నిర్వహించారు. దీంట్లో నూతన ఓటర్ నమోదు, మార్పులు చేర్పులు, ఓటర్ తొలగించేందుకు అవకాశం కలదని తెలియజేశారు. కావున అందరూ ప్రజలు ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని ఆర్డీవో ప్రజలకు పిలుపునిచ్చారు.

శుభకార్యాలయాల వేడుకలో గ్రామాల నాయకులు

నవతెలంగాణ-న్యాల్ కల్

ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో అత్నూర్ గ్రామానికి చెందిన విలేఖరి ఖలీమ్ జరిగిన వలిమా వేడుకలో వివిధ గ్రామాల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్, ముంగి శ్రీనివాసరెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు

వివాహ వేడుకల్లో యువ నేతలు హాజరు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలం పిప్రి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాలిపాటేల్ రాజకుమార్ కుమారుడి వివాహ వేడుకల్లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, యువనేత సాగర్ షేట్కార్ బుధవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, రమేష్ పటేల్, శివకాంత్ పటేల్, సంతోష్ పటేల్, సంగమేష్ పటేల్, సోఫి రహిమాన్, రాజు నాయక్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు సీడ్స్ నూతన ఉత్పాదన

- ఎన్పీ8912 విడుదల

నవతెలంగాణ-చేగుంట



నూజివీడు సీడ్స్ వారి నూతన సన్న రకం ఎన్పీ8912 వంగడాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా స్థానిక శ్రీ మల్లికార్జున ఆగ్రో కెమికల్స్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి ఎన్పీ8912 సన్నరకం లక్షణాలను వివరించారు. ఇది తక్కువ పంట కాలం కలిగి.. కేవలం 115 రోజుల్లో క్రాప్ వచ్చి, దిగుబడి కూడా అధికంగా వస్తుందన్నారు. అంతేకాకుండా అన్ని రకాల చీడ పీడలు అగ్గి తెగులు, సుడి దోమను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. ప్రతీ కంకి పొడువు సుమారు 25 సెంటి మీటర్లు కలిగి వుండి.. ప్రతీ కంకిలో సుమారు350 గింజలు వుంటాయన్నారు. తద్వారా రైతులు తక్కువ పంట కాలంలో అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ రకం పంట రబీ, ఖరీఫ్ రెండూ సీజన్లకు అనుకూలంగా వుంటుందన్నారు. కాబట్టి ఈ రకం పంటను సాగు చేసి రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని సబ్ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ గ్రేసీబాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో వరి ధాన్యం కొనుగోలు పట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమశాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడంతో పాటు లారీలలో రైస్ మిల్లర్లకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఆమె వెంట తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

- జెడ్పీసీఈఓ ఎల్లయ్య

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటిని సర్వేను సక్రమంగా నమోదు చేయాలని మెదక్ జిల్లా జెడ్పీసీఈఓ ఎల్లయ్య అన్నారు. బుధవారం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే వివరాలను ఆయన పరిశీలించారు. సమగ్ర సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల తదితర వివరాలు కరెక్ట్‌గా నమోదు చేయాలని సూచించారు. ఎన్యుమెటర్లకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయాధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండలంలోని నందిగామ పీఎసీఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.గోవింద్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి కొనుగోలు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. వరి ధాన్యంను రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి వరంగా మారిందని నిజాంపేట మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్ అన్నారు. గ్రామానికి చెందిన నాయిని రవికి రూ. 19 వేలు, రవళికి రూ.15 వేలు, రేగుల ఎల్లవ్వకు రూ.85 వేల చెక్కులను అందజేశారు. అలాగే రాంపూర్ గ్రామానికి చెందిన జెల్లా మారుతి కిరణ్ గౌడ్‌కు రూ.20 వేలు, సౌడ రాణికి రూ.8500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట మండలానికి సంబంధించి 23 సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చాయన్నారు. చెక్కుల మంజూరికి సహకరించిన ఎమ్మెల్యేకు మండల, గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మోహన్ రెడ్డి, రాజిరెడ్డి, భూమా గౌడ్, తలహా, జెల్ల లక్ష్మణ్ గౌడ్, శివలింగంగౌడ్, వెంకటస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చినమాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్ టౌన్



హవేలీ ఘనాపూర్ మండలం ఫరీద్‌పూర్ సమీపంలో మంగళవారం సాయంత్రం బైక్ అదుపు తప్పి జక్కన్నపేట గ్రామానికి చెందిన ప్రభాకర్, మహేష్‌లు మృతి చెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి బుధవారం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాలను సందర్శించారు. మృతి చెందిన యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. చిన్న వయసులో ఇద్దరు యువకులు మరణించడం చాలా బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10,000లు ఆర్థిక సాయం అందజేశారు.వీరి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీరి వెంట మెదక్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్, మున్సిపల్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, జక్కన్నపేట మాజీ సర్పంచ్ చామంతుల సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

అయ్యప్ప మాలధారణతో మానసిక ప్రశాంత

- గురు స్వామి రామచంద్ర చారి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

అయ్యప్ప మాలధారణతో మానసిక ప్రశాంత లభిస్తుందని, మాల ధరించడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో విధాల ఉపయోగాలు ఉంటాయని గురు స్వామి రామచంద్రాచారి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని వేణు గోపాలస్వామి దేవాలయం ఆవరణలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్‌తో పాటు పలువురు అయ్యప్ప మాల దీక్ష ధారణ ధరించారు. 41 రోజుల కఠిన దీక్ష చేపట్టిన అనంతరం శబరిమలైలోని స్వామిని దర్శించుకుంటారన్నారు. అధిక సంఖ్యలో యువకులు అయ్యప్ప మాల దీక్షలను చేపట్టడం మంచి పరిణామమన్నారు. గురుస్వాములు, స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-పాపన్నపేట



మతిస్థిమితం సరిగా లేని ఓ వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పొడ్చన్ పల్లి తండాలో చోటు చేసుకుంది. ఏఎస్సై సంగన్న కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తండాకు చెందిన పాల్య భద్యా (68) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత ఏడాది నుంచి మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. రాత్రి అయినా తిరిగి రాకపోయే సరికి కుటుంబీకులు చుట్టుపక్కల వెతికారు. రాత్రి సమయంలో తండా సమీపంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఉన్న భద్యా మృతదేహం కనిపించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడి కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

- ఇద్దరికీ గాయాలు

నవతెలంగాణ-నార్సింగి



అతివేగంగా ప్రయాణిస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని జాతీయ రహదారి 44 కాసులాపూర్ వద్ద చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం జప్తి శివునూర్ గ్రామానికి చెందిన మైలారం నాగరాజు, దొబ్బల సురేష్ నార్సింగిలోని రైస్ మిల్లులో ఆరబెట్టిన వడ్ల వద్దకు వెళ్లి తమ ద్విచక్ర వాహనం పై తిరిగి స్వంత గ్రామానికి బయల్దేరారు. మార్గమధ్యంలో కాసులాపూరు వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వెళుతున్న చిలుకూరి శ్యామ్ ఎర్టిగా కారును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనుక నుంచి బలంగా ఢీ కొట్టగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురు కింద పడి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్స్‌లో రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు.

బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి

- అదనపు కలెక్టర్ నగేష్‌కు ఎస్ఎఫ్ఐ వినతి



నవతెలంగాణ-మెదక్ టౌన్

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అలదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద దళిత పిల్లలు 19 వేల మంది, గిరిజన పిల్లలు 6 వేలమంది మొత్తం 25 వేలమంది చదువుకుంటున్నారన్నారు. ప్రతి ఏటా ఫీజులు చెల్లిం చాల్సిన రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రూ.175 కోట్లు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడంతో దళిత గిరిజన విద్యార్థుల చదువులకు కోత పడే అవకాశం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభు త్వం 8నెలలు చెల్లించలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఈ బిల్లులు చెల్లించకపోవ డంతో పేద విద్యార్థుల తమ చదువులు నష్టపోతున్నారు. ప్రభుత్వం ఫీజు లు చెల్లించకపోవడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పిల్ల లకు వసతి, భోజనాలు కూడా కల్పించలేకపోతుందన్నారు. ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థుల ఫీజులను తల్లిదండ్రులు చెల్లిం చాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు కార్తీక్, అజయ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్ పర్సన్

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శిథిలావస్థలో ఉన్న డ్రైనేజీపై చేపట్టిన అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 16వ వార్డులోని 1వ కల్లు కాంపౌండ్ ముందు ఉన్న డ్రైనేజీ శిథిలావస్థలో ఉన్నందున మరమ్మత్తుల పనులు చేపట్టారు. అట్టి డ్రైనేజీపై పైకప్పులు నిర్మించేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు, 16వ వార్డు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, ఏఈ శ్రీకాంత్, వార్డు ప్రజలు, పాల్గొన్నారు.

అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

అర్హులైన వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మండల పరిధిలోని అర్హులైన 26 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, ఒకరికి షాదీ ముబారక్ చెక్కును ఆయన అందజేశారు. అన్ని వర్గాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగు తుందన్నారు. ఆడపడుచుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గ్రేసీ బాయ్ ఎంపీ డీవో రఫిక్ ఉన్నిసా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయిని మధు, నారా గౌడ్, అలుగుల సత్యనారాయణ, దా చ సంగమేశ్వర్, ఆయా గ్రామాల కార్యకర్తలు, మహిళలు,పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

- మెదక్ ఆర్డీవో రమాదేవి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన వెంటనే రైస్ మిల్స్ యజమానులు లారీలను ఖాళీ చేయించాలని, రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని మెదక్ ఆర్డీవో రమాదేవి అన్నారు. బుధవారం మండలం లోని గాయత్రి రైస్ మిల్‌ను ఆకస్మికంగా ఆర్డీవో రమాదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం సేకరించిన అనంతరం రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. లారీలను బయట నిలపకుండా చూడాలని, లారీల లోడింగ్, అన్ లోడింగ్ ప్రక్రియ త్వరితగతిన చేప ట్టాలని, రైస్ మిల్లులో కూలీలను పెంచుకోవాలని, లారీలను పెంచు కోవాలని, మిల్లుల యజమానులకు తెలిపారు. అనంతరం మండలంలోని కూచన్ పల్లి గ్రామంలో కుటుంబ సర్వే కార్య క్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ సింధు రేణుక, ఉప తహశీల్దార్ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు బేగంపేట విద్యార్థి

నవతెలంగాణ-రాయపోల్



రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, పిడి పావని తెలిపారు. బుధవారం పాఠశాలలో పోటీలకు ఎంపికైన విద్యార్థి రామ్ చరణ్‌ను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వ ర్యంలో ప్రజ్ఞాపూర్ బాలుర పాఠశాలలో నిర్వహించిన ఉమ్మ డి మెదక్ జిల్లా అండర్- 17 బాలుర నెట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి జటు కు ఎంపిక చేశారు. అనంతరం విద్యార్థి రామ్ చరణ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ నెల 23 నుంచి 25 వరకు మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అండర్ -17 నెట్ బాల్ పోటీల్లో రామ్ చరణ్ పాల్గొంటాడని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు

16.16కోట్ల లిఖిత శ్రీరామ నామాలు

నవతెలంగాణ-గజ్వేల్



కార్తీక మాసంలోని పునర్వసు నక్షత్రం (శ్రీరాముడు జన్మించిన నక్షత్రం) పురస్కరించుకొని బుధవారం గజ్వేల్ పట్టణంలోని శ్రీరామ కోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వ ర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారామ చంద్రుల వారికి 16కోట్ల 16లక్షల లిఖిత శ్రీరామ నామాలతో అభిషేకించారు. సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ అంటే సమస్త శుభాలు కలుగుతాయన్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా రామకోటి సంస్థ ద్వారా ప్రతిరోజు లక్షలాది భక్తులు రామ నామాన్ని లిఖిస్తున్నారన్నారు. రామకోటి వ్రాయని వారు ఎవరైనా ఉంటే తక్షణమే రామ నామాన్ని లిఖించి రామకోటి లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన

నవతెలంగాణ-రాయపోల్



అంగన్వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ మహమ్మద్ సుల్తాన అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ అంగన్వాడి కేంద్రం-3 లో ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. చిన్నారులు అందరూ అంగన్వాడీ కేంద్రం సంరక్షణలో ఉండాలన్నారు. బాలింతలు, గర్భిణీలు ప్రతిరోజు పాలు, గుడ్డు, ఆకుకూరలు, మాంసకృత్తులు, పప్పు వంటి సమతుల ఆహారాన్ని తీసుకుంటూ వైద్యుల సలహాలు పాటిస్తే పండంటి బిడ్డకు జన్మం ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్, ఆయా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తొగుట



రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన పాత్కుల రమేష్, ఆశా కార్యకర్త కొయ్యడ యాదమ్మలను బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పరామర్శించారు. బుధవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పాత్కుల రమేష్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్నారు. అదే గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త కొయ్యడ యాదమ్మ అదే ఆసుపత్రిలో శస్త్ర చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ అధ్యక్షులు వారిని పరామర్శించారు. వారి ఆరోగ్యం కుదుట పడాలని కోరుకున్నారు. పరామర్శించిన వారిలో నాయకులు బండారు స్వామి గౌడ్, సుతారి రాంబాబు, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ప్రజలను చైతన్యం చేయడానికి కళా ప్రదర్శన

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు పాటల ద్వారా కళా ప్రదర్శన నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని బూరుగుపల్లి, హవేలీ ఘనాపూర్ గ్రామాలలో ప్రజా పాలన, ప్రజా విజయో త్సవాలు కళ యాత్ర జిల్లా పాలనాధికారి ఆదేశానుసారం సమాచార శాఖ జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యం లో సంబంధిత శాఖల సమన్వయంతో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు వివిధ పాటల రూపంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన యేడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహి స్తున్న ప్రజా పాలన, ప్రజా విజయోత్సవాల కళాకారులు కళా ప్రదర్శన రూపంలో ఆరు గ్యారెంటీ పథకాల అమలు తీరు ను కళాకారులచే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయడానికి మండలాల వారీగా కళాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ సిద్దులు, సంబంధిత సాంస్కృతిక సారథి కళాకారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలి

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్



నవతెలంగాణ-టేక్మాల్

మండలంలోని కాదులూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగి అయిన బొంపల్లి రాజయ్య స్మారక వాలీబాల్ టోర్నమెంట్‌ను డిసంబర్ 4వ తేది నుంచి6వ తేది వరకు నిర్వహిస్తున్నారు. ఈ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్లు హాజరు కానున్నారని తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణలో కాంగ్రెస్ పార్టీ మెదక్ డిస్టిక్ మైనారిటీ ప్రెసిడెంట్ షేక్, మజహర్ బొంపల్లి రాజయ్య, సార్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయండి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్.

లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భాధారణ

నవతెలంగాణ-నిజాంపేట్



జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో నిజాంపేట్ నస్కల్‌లో బుధవారం గర్భకోసి వ్యాధి నివారణ చికిత్సలు, గాలి కుంటు వ్యాధి శిబిరాన్ని నిజాంపేట్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ మౌనిక ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ పాడి పశువులకు గర్భకోశ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువుల ఎద లక్షణాలు గుర్తించి చుడి కట్టే విధంగా చూడాలని సూచించారు. లేగ దూడల్లో నట్టల నివారణ మందులు తాగించడం వల్ల లేగ దూడలు ఎదుగుతాయని తెలిపారు. గోపాల మిత్రుల ద్వారా ఏద సూది వేయించడం వలన మేలు జాతి దూడలు జన్మిస్తాయన్నారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పశు గణాభివృద్ధి నందు నూతన సాంకేతికను తక్కువ ఖర్చుతో రైతు ముంగిట చేర్చి 90% మేలు జాతి ఆడ దూడలు పుట్టించి పాడి రైతుల ఆదాయం పెంచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తక్కువ సమయంలో మేలు జాతి పశువుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు గేదె జాతిలో ముర్రా ఆవు జాతిలో సాయివాల్య, హెచ్ఎఫ్, జెర్సీ ఉన్నాయన్నారు. ఒక లింగ నిర్ధారణ వీర్యకణాల ధర రూ.675లు ఉంటుందని, సబ్సిడీ రూ.425లు, రైతు వాటా రూ.250లు ఉంటుందన్నారు. ఒకే పశువు వరుసగా రెండుసార్లు ఎదలో లింగ నిర్ధారణ కృత్రిమ గర్భదాన చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతుకు రెండుసార్లు చెల్లించిన వాటా ధనం రూ. 500లు తిరిగి రైతు అకౌంట్లో తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుందన్నారు. పాడి రైతులు సద్వినియోగ పర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రులు స్వామి,బాబు, శ్రీకాంత్ గుమ్ముల, కర్రయ్య, పోలు అంజయ్య, మెట్టు శంకరయ్య, మద్దికుంట అంజయ్య, మైసయ్య, మెట్టు రాజు, బిపేట స్వామి, పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ ఉత్సవాల ముగింపు

నవతెలంగాణ-మెదక్ టౌన్



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటితో గ్రంథాలయ వారోత్సవాలు ముగిసినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు పఠనాసక్తిని, గ్రంథాలయాల విశిష్టతను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. సమాజంలో గ్రంథాలయాల పాత్రను విద్యార్థులకు వివరించారు. గ్రంథాలయ ఇంచార్జ్ డాక్టర్ సి చంద్రశేఖర్ మాట్లాడుతూ చదవని వాడు అజ్ఞుండగు, చదివిన సదసత్ వివేక చతురత కలుగున్ అని పోతన చెప్పిన మాటలని గుర్తుచేస్తూ చదువు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలుగా పెద్దలు చెప్పిన మాటను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అధ్యాపకులు డాక్టర్ తిరుమ లరెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ వామన మూర్తి, వెంకటేశ్వర్లు, డాక్టర్ విశ్వనాథం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- బీజేపీ ఎన్నికల ఇంఛార్జి మీసాల చంద్రయ్య



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని మెదక్ జిల్లా బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ మీసాల చంద్రయ్య అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభ్యత నమోదు, నూతన బూత్ కమిటీ మండల కమిటీ వర్క్ షాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు ముక్తకంఠంతో పనిచేసి , ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని నాయకులకు కార్యకర్తలకు ఆయన సూచించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్,బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోడ రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, నాయకులు మల్లారెడ్డి, ఉమాశ్రీ రవి, శ్రీకాంత్ గౌడ్, రాములు నాయక్, సుదర్శన్ , అశోక్, షాదుల్లా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కేసీఆర్ మొక్క కాదు మహావృక్షం

- మాజీ జడ్పీటీసీ లింగాయిపల్లి యాదగిరి

నవతెలంగాణ-రాయపోల్



కేసీఆర్ మొక్క కాదు రేవంత్ రెడ్డి, ఆయన మహా వృక్షం ఆ కొమ్మను కూడ నువ్వు తాకలేవని తాజా మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు విరామం మాత్రమే ఇచ్చారు. రేవంత్ రెడ్డి నువ్వు ముఖ్య మంత్రివి అయినంత మాత్రాన కేసీఆర్‌ని విమర్శించే స్థాయి నీది కాదని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన ఉన్నప్పుడు పరిశోధన కేంద్రాలకు కాళోజి పీవీ నర సింహారావు తెలంగాణ బిడ్డల పేర్లు పెట్టాడనీ నువ్వు తెలం గాణకు సంబంధంలేని వాళ్ళ పేర్ల మీద తెలంగాణను ఏలా లని చూస్తున్నది నిజం కాదా..? కేసీఆర్ నిర్మించిన సచివా లయంలో తెలంగాణకు సంబంధం లేని వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి అపహాస్యం చేసింది నువ్వు కదా..? తెలం గాణ పోరాటంలో ఏనాడు కూడా పాల్గొనని నీకు తెలంగాణ ప్రజలు నన్ను ఓటు వేస్తే నట్టేట ముంచుతున్నావన్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే వాతలు ఎన్ని రోజు ల్లో లేక మిగతా జంతువుల చేతిలో అవమానాలకు గురైన ట్లు త్వరలోనే నీకు కూడా అదే శాస్తి జరుగుతుందని రేవంత్ రెడ్డి ఇది గుర్తుంచుకో అని హెచ్చరించారు.

నేటి నుంచి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

- డీఈఓ యస్. వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సంగారెడ్డి

పాఠశాల విద్యాశాఖ సంగారెడ్డి ఆధ్వర్యంలో 21, 22, 23వ తేదీలలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు డీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం స్థానిక సెయింట్ ఆంటోని ఉన్నత పాఠశాల శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడరు. ఈ సంవత్సరం జరగబోయే వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించి 11 కమిటీలను నియమించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం అన్ని యాజమాన్యాల పాఠశాలలు కలిపి సుమారు 850 వరకు ఎగ్జిబిట్స్ ప్రదర్శనకు వస్తాయని ఇన్స్పైర్‌కు సంబంధించి 95 ఎగ్జిబిట్ వస్తాయని తెలిపారు. ఈ సంవత్సరం ప్రధాన అంశంగా సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్ అనే అంశానికి అనుబంధంగా ఏడు ఉపాంశాలతో జిల్లా స్థాయి రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఉదయం 7:30 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యస్ .వెంకటేశ్వర్లతో పాటు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి , మాజీ సైన్స్ అధికారి విజయ్ కుమార్ , నోడల్ అధికారి లింభాజీ ,సంగారెడ్డి మండల విద్యాధికారి విద్యాసాగర్,కోహిర్ మండల విద్యాధికారి, ప్రింట్ అండ్ మీడియా కన్వీనర్ జాకీర్ హుస్సేన్, కో కన్వీనర్ భాస్కర్ , స్థానిక సెయింట్ ఆంథోని ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఓటమి విజయంకు పునాది
- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-కొండపాక

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విఠల్ నాయక్ అధ్యక్షతన బుధవారం విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డిఈవో మాట్లాడుతూ ఓటమి రుచి చూసినప్పుడే గెలుపు ద్వారా వచ్చే ఆనందాన్ని సంపూర్ణంగా అనుభవిస్తామన్నారు. గెలుపు ఓటములను సమాన దృష్టితో చూడాలని, గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, ఓటమిని కూడా అంగీకరించాలన్నారు. పాఠశాల విద్యార్థులు ఈ నెలలో జరిగిన జాతీయ, ఉమ్మడి రాష్ట్ర, రాష్ట్ర స్థాయిలో సహ పాఠ్యాంశాల్లో జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. శ్రీనివాస్ రెడ్డి, మండల నోడల్ అధికారి విఠల్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు రఘు వర్ధన్ రెడ్డి, హారతి, రామస్వామి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, బాలమల్లయ్య, సత్యలక్ష్మి, రాకేష్, రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల నూతన కార్యదర్శిగా ఎండి షఫీక్



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా సలాక్‌పూర్ గ్రామానికి చెందిన ఎండి షఫీక్ హమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి బుధవారం తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా సుంకోజు ప్రశాంత్, నారదాసు కనకయ్య, కొండూరు ఎల్ల స్వామి, బెజాడి మల్లారెడ్డి, అల్ల రమేష్ ఎన్నికైనట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా షఫీక్ హమ్మద్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, చెట్టిపల్లీ సత్తిరెడ్డి, రాళ్లబండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, కొంగరి వెంకట్ మావో, చొప్పరి రవికుమార్, తాడూరి రవీందర్, బండకింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసిన కలెక్టర్

నవతెలంగాణ-కొండపాక




రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిష్టినా జడ్ చోంగ్తూ, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ ఫ్యాక్టరిస్ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్‌లను బుధవారం హరిత మినర్వా హెూటల్ వద్ద జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి వేరు వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వేములవాడ పర్యటన వెల్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జిల్లాలోని మినర్వా హెూటల్ వద్ద కొద్దిసేపు ఆగారు. వారు జిల్లా కలెక్టర్‌తో ఆయా శాఖల గుర్చి చర్చించారు.

మధ్య తరగతి వర్గాలకు జీవనాధారం కల్పించాలి

- డీఎస్పీ అధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రమందజేత

నవతెలంగాణ-బెజ్జంకి




మధ్య తరగతి వర్గాల ప్రజల జీవనాధారం విద్య, వైద్యం, ఉపాధి, భూ మి, ఇళ్ల ప్రభుత్వం కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ అధ్వర్యం లో బుధవారం మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రమందజేశారు. డీఎస్పీ మండలాధ్యక్షులు మాంకాలి సురేష్, మండల నాయకులు ప్రవీణ్, వెంకటస్వామి, తరుణ్, సంజయ్, పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

- మర్కుక్ ఎవో డా.టి.నాగేందర్ రెడ్డి


నవతెలంగాణ-మర్కుక్



రైతులు సంప్రదాయ పంటలను సాగు చేయడమే కాకుండా, ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించి, లాభాలు గడించవచ్చని మర్కుక్ ఏవో డా.టి.నాగేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అయిల్ పామ్ సాగు చేసిన రైతులు ఎకరానికి సరాసరి10 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. టన్ను ధర రూ. 19,140 అని , సాగు ఖర్చు రూ.30 వేలు తీసివేసిన ఏడాదికి రూ.1,61,400 ఆదాయం వస్తుందని తెలియజేశారు. కావున రైతులు అదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటలను సాగు చేయాడానికి రైతులు ముందుకు రావాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుంది


- 28న ఛలో ఢిల్లీ కార్యక్రమం
- రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు



నవతెలంగాణ-సిద్దిపేట

కేంద్ర ప్రభుత్వం విద్యార్థి, నిరు ద్యోగ, కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరిస్తుందని రెవల్యూష నరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఛలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎస్పీ తో పాటు పలు ప్రజా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల28నఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగట్టి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె కుమార్, జిల్లా నాయకులు స్వామి, బాలకృష్ణ, శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏపీఎం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం లోని ప్రభు త్వ కొనుగోలు సెంటర్లను ఏపీఎం శ్రీనివాస్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు ఎలా జరుగుతున్నాయో రైతులని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 8 సెంటర్లలో 249 మంది రైతుల నుంచి 11,378 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలియజేశారు. తప్పనిసరిగా రైతులు కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ శివ, చరణ్ సింగ్, సీఏ స్వరూప, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దర్గా ప్రాథమిక పాఠశా లను సిద్దిపేట డీఈవో శ్రీనివాసరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి పలు సూచనలు ఆయన చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు.

జిల్లా తెలంగాణ అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ఏర్పాటు




నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేట జిల్లా తెలం గాణ అగ్రి డాక్టర్స్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం కొండపాక మండ లం దుద్దెడ రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. సిద్దిపేట యూనియన్ గౌరవ చైర్మన్‌గా రాధిక , అధ్యక్షులుగా బి.మల్లేశం , ప్రధాన కార్యదర్శిగా జి.శివరామకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ మల్లయ్య, వైస్ ప్రెసిడెంట్ అఫ్రోజ్, ఆర్గనైసింగ్ సెక్రటరీ గా హరిణి, ట్రెజరర్‌గా నరేష్, ఉమెన్ సెక్రటరీగా ప్రగతి, కల్చరర్ సెక్రటరీగా వసంతరావు, పబ్లిసిటీ సెక్రటరీగా సత్యాన్వేష్, సభ్యులుగా ప్రకాష్, శైలజలతో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్‌గా అనిల్ కుమార్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గత ఐదేండ్లుగా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించినటువంటి జి.నాగరాజు ట్రెజరర్‌గా వ్యవహరించిన బి.పరశురామ్‌లకు సన్మానం చేశారు. ఈ మధ్యకాలంలో బదిలీపై సిద్దిపేట జిల్లాకు వచ్చిన నూతన వ్యవసాయ అధికారులను అసోసియేషన్‌లోకి ఆహ్వానించారు.

21 రకాల వికలాంగుల వివరాలు నమోదు చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య


నవతెలంగాణ-కొండపాక



ప్రభుత్వం చేపట్టిన సర్వేలో 21 రకాల వైకల్యాల వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాల్లో 5శాతం వికలాంగుల కేటాయించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పీఆర్డీ మండల కమిటీ సమావేశం జిల్లా నాయకులు సాయిలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ రూ. 6వేలకు అమలు చేయాలని కోరారు. కుటుంబ యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరించడానికి సర్వేలోని పార్ట్ 1 ఫారంలోని 13వ నెంబర్ కాలమ్‌లో మీరు దివ్యాంగుల అని అడిగారని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం 21 రకాల వైకల్యాలను గుర్తించిందని తెలిపారు. సర్వే పత్రంలోనే కాలమ్ 13లో కోడ్ నింపడా నికి షెడ్యూల్డ్ నింపడానికి సూచనల పేరుతో ప్రత్యక్షంగా హ్యాండ్ బుక్ ఇచ్చారని అందులో మిగతా వివరాలు సమగ్రంగా ఉన్నప్పటికీ వికలాంగుల వివరాలు మాత్రము సమగ్రంగా లేవని అన్నారు. వికలాంగులకు కులాలకు ఇచ్చిన ప్రాధాన్యత వికలాంగులకు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం వికలాంగుల గురించి ఏనాడు పట్టించుకోలేదని ఈ ప్రభుత్వం మార్పు చేస్తామని అధికారంలోకి వచ్చి గత ప్రభుత్వం బాటలోనే నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేపత్రంలో వికలాం గుల వివరాలు వైకల్య రకాలు లేకుండా ప్రింట్ చేయడం అంటే వికలాంగుల పట్ల వివక్ష చూపడమేనని అన్నారు. 21 రకాల వైకల్యాల కోడును వెంటనే చేర్చి సర్వే కొనసాగించాలని కోరారు. వికలాంగులకు ఎలాంటి నిబంధన లేకుండా నడవలేని వారందరికీ ట్రై సైకిల్ చార్జింగ్ వాహనాలు, చెవిటి వారికి వినికిడి పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న కలెక్టరేట్ ఎదుట జరిగే దర్నాకు అందరు పాల్గొనాలని కోరారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో కోరే శ్రీనివాస్, కానుగంటి రాజు, బుల్లి పల్లె బాలలక్ష్మి, రాములు, మేకల కనకయ్య వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నవతెలంగాణ-గజ్వేల్




గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే దేవాలయాలని, వాటిని సద్వినియోగం చేసుకున్నప్పుడు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ వి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాలలోని పుస్తకాల్లో వివిధ రచయితలు, కవులు ఎందరో మహానుభావులు తమ జీవిత కాలంలో సంపాదించిన విజ్ఞానం నిక్షిప్తమై ఉంటుందని, విద్యార్థులు వాటిని చదవడం ద్వారానే వారికి సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గణపతి రావు మాట్లాడుతూ విద్యార్థులు పఠనాసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల గ్రంథాలయంలోని వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేలా వ్యాసరచన, పుస్తక సమీక్ష, క్విజ్, పుస్తక ప్రదర్శనలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి.వెంకటేష్, అధ్యాపకులు డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శీలం మహేందర్, డాక్టర్ అలివేలు, డాక్టర్ వై.రామచంద్రం, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలి

- హక్కుల పరిరక్షణకై మాలలంతా ఏకం కావాలి
- మాలల సింహగర్జనను జయప్రదం చేయాలి
- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ

నవతెలంగాణ-చేర్యాల



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గత నెల 25 భద్రాచలం నుంచి చేపట్టిన మాలల మహాపాద యాత్ర బుధవారం సిద్దిపేట జిల్లా జక్కాపూర్‌లోకి ప్రవేశిస్తుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలో విలేకరు లతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షు లు రాష్ట్ర వ్యాప్తంగా16 జిల్లాలు, 35 నియోజక వర్గాలు, 38 రోజులు, వేయ్యి కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే జిల్లాకు చేరుకొని 23 వర కు పాద యాత్ర కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి మూడెకరాల భూమి, దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, కార్పొరేషన్ రుణాలు,గురుకుల సీట్లు, ఎవరు ఎక్కు వగా ఉపయోగించుకున్నారో శాస్త్రీయ ఆధారాలతో ప్రభు త్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. పాదయా త్రకు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు,విద్యార్థి, యువజన నాయకులు, కర్షక, కార్మిక, మహిళలు, కవులు, కళాకారులు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టు లు, వ్యాపారవేత్తలు రాజకీయ పార్టీలకు పాద యాత్రలో వందలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


నవతెలంగాణ-కొండపాక

రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం మాలలంతా ఏకం కావాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ అన్నారు. మండలం దుద్దెడలో బుధవారం మాలల మహాపాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జనకు అధిక సంఖ్య లో రావాలని పిలుపునిచ్చారు సింహగర్జనలో భాగంగా పాదయాత్ర ఈనెల 21, 22, 23, తేదీల్లో సిద్దిపేట జిల్లాలో పెళ్లి సుధాకర్ నేతృత్వంలో జరుగుతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆగస్టు 1న ఇచ్చిన తీర్పును నిరసిస్తూ డిసెంబ ర్ 1న పెరేడ్ గ్రౌండ్లో 10 లక్షల మందితో మాలల సింహ గర్జన చేపట్టామన్నారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమా నికి నాంది పలకాలని అన్నారు. మాలల సింహగర్జనను ఉద్యోగులు, విద్యార్థులు, కర్షకులు, కార్మికు లు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలి స్టులు, వ్యాపారవేత్తలు లక్షలాదిగా తరలివచ్చి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెరుగు నాగరాజు, మెరుగు శ్రీనివాసు, పంబాల నరసిం హులు, తలారి యాదగిరి, తలారి పెద్ద యాదగిరి, తలారి చంద్రిక, మెరుగు లక్ష్మి, తలారి కనకవ్వ, మెరుగు రాజవ్వ పాల్గొన్నారు.



కాంగ్రెస్ విజయోత్సవాలు ఎందుకు..?

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుం టున్నారని బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అబద్ధపు, అసత్యపు ప్రచారాలతో ప్రజలకు ఇచ్చిన అమలు కానీ 420 హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుకాని 6 గ్యారంటీలను నెరవేర్చా లని డిమాండ్ చేశారు. ఫార్మా పేరుతో రైతులపై అక్రమ కేసులు పెడుతున్నందుకు విజయోత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు.గత కేసిఆర్ పదేండ్ల పరిపాలన కాలంలో రాష్ట్రం అద్భుతంగా పురోగమించింది అన్నారు. నేడు కాంగ్రెస్ అసమర్ధత వల న రాష్ట్రం తిరోగమనడం బాట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు విద్యార్థులు, రైతులు, మహిళ లు, ఉద్యోగ సంఘాలు రేవంత్ రెడ్డి అసమర్ధ నిర్ణయాల వలన రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు నిరసనలు చేపడుతున్నారని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ రేవంత్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యం దీనికోసం విజయోత్సవలు జరుపుతున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం

- మాల మహానాడు నేతలు సత్తయ్య, శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట

మాల, మాల ఉప కులాలు అన్ని ఏకమై వర్గీకరణను అడ్డుకొని తీరుతామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకర పోరాట సమితి నాయకులు గుడిమల్ల సత్తయ్య, కొదాది శ్రీనివాస్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన మాలల సింహగర్జన కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలు పేరుతో కమిటి వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మాలలంతా ఏకమై మాలల సింహ గర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లిబిల్లి నర్సింగ్ రావు, జంజీరపు ఎల్లేష్, బొమ్మల విజయ్, డి దేవదాస్, రాగుల కృష్ణ, శంకర్, చేపూరి యాదగిరి, మల్లేశం, అరుణ్ కుమార్, పాల్గొన్నారు.

సర్వేను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

- డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

నవతెలంగాణ-గజ్వేల్



కుల గణన సర్వేలో తమ వివరాలను నమోదు చెసుకొని సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం బెజుగమ గ్రామంలోని దళిత వాడలో జరుగుతున్న సర్వేలో ఆయన పర్యవేక్షించారు. కుటుంబాల వివరాల నమోదు పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వే తమ సామాజిక,ఆర్థిక, రాజకీయ, భూమి, ఉపాధి, విద్య రిజర్వేషన్‌ల వల్ల లబ్దిపొందున వివరాలు రాయించుకొవాలన్నారు. భూమి లేకపొవడం, భూమి వుండి పట్టాలు లేకపొవడం, అసైన్డ్ భూముల అన్యాక్రాంతం వివరాలని విధిగా నమోదు చేయించుకొవాలన్నారు. చివరి ప్రశ్నలో దళిత కుటుంబాలు ఎదుర్కున్న కుల వివక్ష, దేవాలయాల ప్రవేశాల నిరాకరణ నమోదు చేయించాలన్నారు. గ్రామాల నుంచి అంతరాష్ట్ర పరిధిలో వలసలు వెళ్ళి వారి వివరాల కాలమ్ చేర్చాలని ప్రభుత్వాన్ని కొరారు. ఈ కార్యక్రమంలో సర్వేదారులు శంకరయ్య గ్రామస్తులు సురేందర్,పెంటయ్య వెంకటమ్మ, శ్యామల, నర్సింలు, భాను పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి

- రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

నవతెలంగాణ-గజ్వేల్



21న తేదీన ఘనంగా నిర్వహిస్తున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలు, ప్రపంచ మత్స్యకా రుల దినోత్సవంలను విజయవంతం చేయాల ని రాష్ట్ర ముది రాజ్ మహాసభ ఉపాధ్య క్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా, ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెం డా పేరుతో ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యం గా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమ లులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన త్వరగా పూర్తిచేసి రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన పెంచాలని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అభయహస్తంలో పేర్కొన్న హామీ మేరకు ముదిరాజ్, ముత్తరాసి, తెనుగోళ్లను బీసీ-డి నుంచి బీసీ-ఏ కు మార్చాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలిని నియమించాలని పేర్కొన్నారు. తెలంగాణ మత్స్యశాఖకు రూ 3వేల కోట్లు కేటా యించి వివి ధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని వివరించారు.

నవతెలంగాణ-కొండపాక

ముదిరాజ్ హక్కుల సాధన కోసం ఏర్పడిన ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని కొం డపాక మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిర్ర రాజు కోరారు. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద బుధ వారం దశాబ్ది ఉత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించా రు. గురువారం గ్రామ గ్రామాన మత్స్యకారుల దినోత్సవం నిర్వ హించి పతాకాన్ని ఎగరవేయాలని కోరారు. కార్యక్రమం లోయువజన విభాగం అధ్యక్షులు సున్నం భాస్కర్, శివకు మార్, కిష్టయ్య ఉన్నారు.



వాటర్ అండ్ శానిటేషన్ ప్రణాళికను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి


నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



వాటర్ అండ్ శానిటేషన్ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా నీరు, పారిశుద్ధ్య మిషన్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన త్రాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలను అందించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని అన్నారు. ఇంటింటికి, ప్రభుత్వ సంస్థలకు మిషన్ భగీరథ కార్యక్రమంలో శుద్ధమైన త్రాగునీరును అందిస్తున్నామని ఎక్కడైనా నీరు అందని ప్రభుత్వ సంస్థలు ఉంటే గుర్తించి మిషన్ భగీరథ త్రాగునీరు అందించేందుకు ప్రణాళికలు చేయాలని అన్నారు. వ్యక్తిగత, కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మించి జిల్లాను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా చేసుకోవడం జరిగిందని, ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులను అనేకం పొందామన్నారు. గ్రామాల్లో , పట్టణాల్లో ఇప్పటికే ఉన్న త్రాగునీరు, పారిశుద్ధ్య వనరులను పగడ్బందీగా ఉపయోగించుకోవాలన్నారు. గ్రామ పారిశుద్ధ్య కమిటీలు చురుగ్గా వ్యవహరించేలా చూడాలని డిసెంబర్ 10 వరకు వాటర్ అండ్ సానిటేషన్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్, డీడబ్ల్యు శారద, డీపీఓ దేవకిదేవి, డీఈఓ శ్రీనివాసరెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌ఓ పల్విన్ కుమార్, జెడ్పీ సీఈఓ రమేష్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఈఈలు, సీడీపీఓలు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వక్ఫబోర్డ్ చైర్మెన్‌ను సన్మానించిన పూజల హరి కృష్ణ


నవతెలంగాణ-సిద్దిపేట



వేములవాడలో జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్ళుతు మార్గ మధ్యలో సిద్దిపేటలో ఆగిన రాష్ట్ర వక్ఫబోర్డ్ చైర్మెన్ అజ్మాతుళ్ళని ఘనంగా సన్మానించినట్లు నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అజ్మాతుళ్ళ మాట్లాడుతూ సిద్దిపేటలో బీఆర్ఎస్ మనుగడ లేకుంట అవుతదని, కాంగ్రెస్ రోజు రోజు బలోపేతం అవుతుందటం హర్షించే విషయం అని, నియోజకవర్గ ఇంచార్జి హరి కృష్ణకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, సీనియర్ మైనారిటీ నాయకులు కాలీముద్దీన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపి కృష్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం లక్ష్మి, సీనియర్ నాయకులు వహీద్ ఖాన్, షాబుద్దీన్, కొంగ సాంబమూర్తి, వాహబ్, రషద్, జనార్దన్ రెడ్డి, వనజ, అజమాత్ పాల్గొన్నారు.

ఆటో అదుపుతప్పి చెట్టుకు ఢీకొని డ్రైవర్ మృతి

నవతెలంగాణ- రాయపోల్



అజాగ్రత్తగా, అతివేగంగా ఆటో నడుపుతూ అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వడ్డేపల్లి గుర్రాలసోప చౌరస్తా వద్ద మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ కు చెందిన బిల్లివాల చంద్రకాంత్ (36) ఆటోడ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారు. నిజామాబాద్ నుంచి మంగళవారం ఉదయం తన ఆటో నెం టీఎస్ 16 యూఏ 8626 వాహనంలో వారి చెల్లె వద్దకు రాంసాగర్ గ్రామానికి వచ్చి చూసి తిరిగి సాయంత్రం 6.30 గంటలకు నిజామాబాద్ ఇంటికి వెళ్లడానికి పోయే క్రమంలో మార్గమధ్యం లో గుర్రాలసోఫా సమీపంలో గజ్వేల్-చేగుంట రోడ్డు మార్గంలో తన ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి మూలమలుపు వద్ద రోడ్డుకు కుడివైపు రోడ్డు క్రిందికి వెళ్లి చెట్టుకు బలంగా ఢీ కొట్టాడు. ఆ ప్రమాదంలో అతని తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అదే సమయంలో అక్కడ నుంచి వెళ్తున్న రాంసాగర్ గ్రామస్తులు చూసి అతని బావకు సమాచారం ఇవ్వగా వారు వెంబడే సంఘటన స్థలానికి వచ్చి చంద్రకాంత్ ను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుని తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి తెలిపారు.

జర్నలిస్టును పరామర్శించిన తోటి జర్నలిస్టులు


నవతెలంగాణ-చేర్యాల



గత కొద్ది రోజుల క్రితం వాకింగ్ చేస్తుండగా వాహనం ఢీకొని గాయాల పాలైన జర్నలిస్టు చేర్యాల మండలం పరిధిలోని ముస్త్యాల గ్రామానికి చెందిన కీసర మల్లేశం గౌడ్‌ను తోటి జర్నలిస్టులు బుధవారం ఆయన నివాసంలో పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మంతెన చంద్రారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తుంగ పవన్, జర్నలిస్టులు నవీన్, బిజ్జ రాము, రాజు కొంక మహేష్, కర్రోళ్ల నవజీవన్, పచ్చిమడ్ల సాయి, నాగరాజు తదితరులు ఉన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొండపాక: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. కొండపాక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్థాయి బాక్సింగ్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో నైపుణ్యత సాధించి మంచి క్రీడాకారులుగా ఎదురుగాలని సూచించారు. గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు మరింత నైపుణ్యత సాధించి పోటీల్లో పాల్గొనాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. డీఈవో ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, ఎస్జీఎఫ్ సెక్రెటరీ సౌందర్య, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 14, అండర్ 17 బాలుర, బాలికల విభాగంలో విద్యార్థులను ఎంపిక చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం

-రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సుధాకర్



నవతెలంగాణ-రాయపోల్

సిద్దిపేటలో జనవరి 4, 5వ తేదీలో జరిగే తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సుధాకర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్పూర్ సబ్ స్టేషన్‌లో దౌల్తాబాద్, రాయపోల్ మండలాల సెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల్లో కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తులో వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు పద్మనాభం, ఉపాధ్యక్షులు సత్తిరెడ్డి, రవీందర్, ప్రధాన కార్యదర్శి నజీర్, కోశాధికారి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గణేష్, అంజద్, సహాయ కార్యదర్శులు పృధ్వి, సత్తయ్య, రాజు, కరుణాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రామగోని రవికుమార్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ యాదగిరి యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యాదగిరి గౌడ్, నాయకులు శ్రీమాన్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టును పరామర్శించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బూసిరెడ్డి నరోత్తంరెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకట్ (మాజీ ఎంపీపీ) సందర్శించి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి కుటుంబ సభ్యులను, సీనియర్ జర్నలిస్ట్ నరోత్తం రెడ్డిని పరామర్శించి మరణించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీలు కంది రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్మెర నర్సింహ్మారెడ్డి, రవీందర్ రెడ్డి సంతోష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నేడు కోహెడలో చెకుముకి టాలెంట్ పరీక్ష

నవతెలంగాణ-కోహెడ

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఉపాధ్యాయుడు, జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ బుడుగు రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించి కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని కోరారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కో కన్వీనర్ పోకల నగేష్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు రైతు మృతి


నవతెలంగాణ-కోహెడ


ఫైల్

మండలంలోని తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతు లెంకల రాజయ్య (57) తన వ్యవసాయ పొలం వద్ద వరి కొయ్యలను కాల్చుతున్న క్రమంలో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడగా ఊపిరాడక మంటల్లో పడి చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజయ్య తన వ్యవసాయ పొలం వద్ద వరి కొయ్యలను తగలబెట్టగా గాలి తాకిడికి మంటలు ఒక్కసారిగా ఎగిసిపడడంతో వాటిని ఆర్పేందుకు ప్రయత్నించాడు. దీంతో పొగ, మంటల తాకిడికి తట్టుకోలేక ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు లెంకల శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అభిలాష్ తెలిపారు.

అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో దువ్వల రాజయ్య వ్యవసాయ పొలంలోని షెడ్డులో అక్రమంగా నిల్వ చేసిన రేషన్ బియ్యం ఉన్నదని సమాచారం మేరకు రైడ్ చేయగా 39.20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ప్రజా పంపిణీ ద్వారా చేసే రేషన్ బియ్యం దాదాపు 70 ప్లాస్టిక్ సంచుల్లో లభించాయని పేర్కొన్నారు. అక్కడే విచారణ చేపట్టగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోతు వెంకటేశ్, కోనాయిపల్లి గ్రామానికి చెందిన దువ్వల రాజయ్యలు ఇద్దరూ కలిసి రేషన్ బియ్యాన్ని చుట్టుపక్కల గ్రామాల నుంచి తక్కువ రేటుకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేశారు. పౌల్ట్రీ ఫాంలకు అధిక ధరలకు అమ్మటం కోసం కోనాయిపల్లి శివారులోని దువ్వల రాజయ్య వ్యవసాయ షెడ్డులో డంప్ చేశారు.అక్రమంగా నిల్వ చేసిన ఈ బియ్యాన్ని సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి పంచనామా నిర్వహించారు. రాజిరెడ్డి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసినట్లు రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ వివరించారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కొండపాక



వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ఓ ప్రయివేట్ రెడిమిక్స్ కంపెనీలో పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మహనంద సర్దార్ బుధవారం రెడిమిక్స్ కంపెనీ సమిపంలోని విద్యుత్ స్తంభాలకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న కుకునూర్‌పల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలు తెలియాల్సిందని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు

టెలికాం బోర్డు మెంబర్‌గా అంబడిపల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-సిద్దిపేట



టెలికాం బోర్డు మెంబర్‌గా సిద్దిపేటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు అంబడిపల్లి శ్రీనివాస్ నియమి తు లయ్యారు. బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా నియామక పత్రం అందు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుం దనడానికి తనకు పదవి రావడమే నిదర్శనం అన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, పార్టీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతి బాధాకరం

-మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్


నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



అనారోగ్యంతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి చెందడం బాధాకరమని మాజీ గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. బుధవారం గజ్వేల్ మండలంలోని జాలిగమ గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త గౌలి భిక్షపతి మృతి చెందడంతో ఆయన మృతుని నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను మండల సీనియర్ నాయకులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డితో కలిసి పరామర్శించి, మనో ధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పక్షవాతం సంభవించి మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం వారికి ధైర్యము చెప్పడం జరిగిందన్నారు. పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని, వారు పార్టీకి చేసిన కృషిని గుర్తు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బారసా నాయకులు అశోక్ రావు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శివయ్య రాజేశ్వర్ రెడ్డి, నరసింహులు గౌడ్, లక్ష్మణ్, కార్యకర్తలు, ఉన్నారు.

జాతీయ వాలీబాల్‌కు కిష్టాపూర్ విద్యార్థిని

నవతెలంగాణ-గజ్వేల్



ఉత్తరప్రదేశ్లో డిసెంబర్ 10 నుంచి నిర్వహించే ఎస్‌జీఎఫ్ అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్‌కు చెందిన విద్యార్థిని పవిత్ర ఎపికైన సందర్భంగా బీజేపీ గజ్వేల్ పట్టణ శాఖ తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ ఆ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు చెప్యాల వెంకట్ రెడ్డి, నరసింహ ముదిరాజ్, నాయిని సందీప్, మైస విజయ్, గజ్వేల్ పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు కుంకుమ రాణి, ఉపాధ్యక్షురాలు మంతూరి మమత, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలసిన అనిల్ కుమార్

నవతెలంగాణ-సిద్దిపేట

వేములవాడకు వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో స్వాగతం పలికినట్లు సిద్దిపేట నియోజక వర్గ ఎన్ఎస్‌యూఐ నాయకులు అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌కి రోజురోజుకు ప్రజల నుంచి ఆదరణ పెరుగుతుందని అన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు మెండుగా అవకాశాలు

- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లాలో ఆయిల్ పామ్ సాగకు మెండుగా అవకాశాలు చాలా ఉన్నాయని రైతులను ఒప్పించి సాగుకు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి వ్యవసాయ, హార్టికల్చర్, ఆయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలో ఆయిల్ పామ్ సాగుపై అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో రైతులు కంటిన్యూగా అధిక ఆదాయం పొందడమే కాకుండా అంతర పంటల ద్వారా అదనపు ఆదాయంను పొందవచ్చని అన్నారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కూడా వేగంగా జరుగుతున్నందున రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కూడా సులభం అవుతుందని అన్నారు. రైతులతో సమావేశాలు నిర్వహించి సాగు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించి రైతు పామ్ ఆయిల్ పంటలు వేసేలా ప్రోత్సహించాలని అన్నారు. వ్యవసాయ క్లస్టర్ల వారిగా ఇచ్చిన టార్గెట్‌కు అనుగుణంగా ఆయిల్ పామ్ మొక్కలను నాటించాలని లక్ష్యం చేరడంలో నిర్లక్ష్యం వయించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులతో ఆయిల్ పామ్ తోటలలోకి ఎక్స్ ప్లోజర్ విజిట్ చేయాలన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ అధికారులు రెగ్యులర్‌గా విజిట్ చేసి సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. హార్వెస్టర్‌తో వరిధాన్యాన్ని కోసేటప్పుడు తాలు అక్కడే పోయేలా హార్వెస్టర్‌లో బ్లోయర్ వేయించాలని, బీవస్‌లో గేర్ ఉండేలా హార్వెస్టర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే దొడ్డు, సన్నని ధాన్యాన్ని గుర్తించడంలో కేంద్రంలో నిర్వాహకులకు సలహాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్టికల్చర్, మార్క్ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతమైన ఆశయాలతో ముందుకు సాగాలి

- ఎమ్మెల్సీ సురభి వాణీదేవీ
- సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం
- మెరిట్ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

విద్యార్థి దశ నుంచే ఉన్నత ఆశయాలను ఏర్పరచుకొని వాటి ఆశయ సాధనలో ముందుకు సాగాలని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల సెక్రెటరీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి విద్యార్థులకు సూచించారు. బుధవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ సమీపంలో గల సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో బి.ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థులకు జరిగిన ఓరియెంటెషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు కన్న కళలను సాకారం చేయడానికి విద్యార్థులు నిరంతరం కష్టపడుతూ చదువుకోవలన్నారు. ఒక మంచి లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో ముందుకు వెళ్ళిన రోజు భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటారని తెలిపారు. మొదటి సంవత్సరం నుండే క్రమశిక్షణతో పాటు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దాని సాధనకోసం కృషి చేయాలని సూచించారు. ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. హైద్రాబాద్ నగరంలో తయారయ్యే ఫార్మా ఉత్పత్తులు విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నమన్నారు. ఫార్మసీ విద్యకు మంచి భవిష్యత్తు ఉన్నదని, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ చైర్మెన్ సురభి దయాకర్ రావు ఆశయాలకు అనుగుణంగానే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఈ ప్రాంతంలో కళాశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటరమణ మాట్లాడుతూ కళాశాల సెక్రెటరీ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, వారి సలహాలు సూచనలు పాటిస్తూ విద్యార్థులు వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. కోర్సు అనంతరం మెరుగైన ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఫార్మా రంగానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉందని తెలిపారు. అనంతరం అకడమిక్ స్థాయిలో ఉన్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్, డాక్టర్ స్వాతి, చెరుకు నరేష్ రెడ్డి, సౌందర్య సౌమ్య, పూజిత, భారతి, శ్రీముఖి, బి.అరుణ, లుబ్న, రాజేశ్వరి, కృష్ణ, మజీద్, కే.అరుణ, ప్రవీణ్, కరుణాకర్, అనిల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళ సాధికారత

నవతెలంగాణ-మర్కుక్



కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మహిళ సాధికారత సాధ్యమని మర్కుక్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు సాయిరెడ్డి జితేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్‌లో ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుందని, ప్రతి ఒక్క మహిళా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నెలలోపే మహిళకు ఉచిత బస్ ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు తక్కువ వడ్డీతో డ్వాక్రా రుణాలు అందిస్తున్నారు. రాబోవు కాలంలో కూడా మహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల రూ.2500లు అందించి మహిళలను అభివృద్ధి చేస్తుందని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు కట్టిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యమే మహిళా సాధికారత అని అన్నారు. ప్రతి మహిళను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ఇందిరమ్మ టిఫిన్ సెంటర్, మహిళా మీ సేవ కేంద్రాలు, మహిళా గ్రూపులకు చిన్న చిన్న కాంట్రాక్టులు అందిస్తూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కాంక్షిస్తున్నారు.

కనీసం పత్రిక ప్రకటన చేయని ఎమ్మెల్యే పల్లా

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

నాడు రెవిన్యూ డివిజన్ కోసం ఈ ప్రాంత ప్రజలు, మేధావులు, యువకులు, విద్యార్థులు పోరాటం చేసినపుడు కనీసం మాటవరసకు కూడా రెవిన్యూ డివిజన్ కోసం కనీసం ఎమ్మెల్యే పత్రిక ప్రకటన చేయలేదని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్మ ఆగంరెడ్డి ఆరోపించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము రవితో కలిసి ఆయన మాట్లాడుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పదవిలో ఉన్నా లేకున్నా అనునిత్యం నెలలో ఇరవై రోజులు ప్రజల్లో ఉంటూ కష్ట సుఖాలు తెలుసుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధికోసం అహర్నిషలు కృషి చేస్తుంటే దాన్ని జీర్ణించుకోలేక ప్రజల్లో మనుగడ కోల్పోయి ఎమ్మెల్యే కుప్పిగంతులు వేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రాంతానికి కోర్టు తెచ్చింది కొమ్మూరే నని, గెలవకున్నా ఈ ప్రాంత అభివృద్ధి కోసం రూ.కోట్లాది నిధులను తీసుకొస్తుంటే తట్టుకోలేక కార్యకర్తలతో ప్రకటనలు చేయిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలసి పని చేయాలని లేకుంటే ప్రజలే తరిమేస్తారన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, పీఏసీఎస్ చైర్మెన్ మెరుగు కృష్ణ, పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్లు ముస్త్యాల యాదగిరి, చెవిటి లింగం, యూత్ కాంగ్రెస్ నాయకులు కర్క సంతోష్ రెడ్డి, గణపురం వెంకటేష్, అందె నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటర్ నమోదు చేసుకోవాలి

- పటాన్ చెరు తహసిల్దార్ రంగారావు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఈ నెల 23, 24న ఉన్నందున అర్హులైన వారందరూ ఓటర్ నమోదు చేసుకోవాలని తహసిల్దార్ రంగారావు చెప్పారు. బుధవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఎస్ ఆర్ - 2025) సమావేశంలో 24, 25 రెండు రోజులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉన్నందున అర్హులైన అందరూ ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 28వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించబడతాయన్నారు. తుది ఓటరు జాబితా జనవరి 6న పబ్లికేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 23న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉన్నందున వాటిపైన ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23 నుంచి డిసెంబర్09 వరకు ఆర్జీ చేసుకోవచ్చున్నారు. డిసెంబర్ 25 వరకు అభ్యంతరాలను పరిష్కరించి సప్లిమెంటరీ జాబితాను ఎమ్మెల్సీ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గముల ఓటరుల తుది ఓటరు జాబితా డిసెంబర్ 30న తుది జాబితా పబ్లిష్ వెలువడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎలక్షన్ డిటి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి, బిజెపి పార్టీ నాయకులు నరేష్ కుమార్, బీఎస్పీ పార్టీ నాయకులు ప్రశాంత్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమ్ భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ జేఏసీ సంకల్ప దీక్ష

- సంకల్ప దీక్ష చేర్యాలలో కాదు గాంధీభవన్, సచివాలయంలో చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు అనేక ఏండ్ల నుంచి పోరాటాలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేయడం సరికాదని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో అన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశం అత్తిని శారద అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వెంకట మావో మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలతో ఏర్పాటు కావాల్సిన జేఏసీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసుకొన్న అధికార కాంగ్రెస్ చేర్యాల ప్రాంత ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఈ జేఏసీ ఈ నెల 30న సంకల్ప దీక్షకు పిలుపునివ్వడం అర్థరహితంగా ఉందన్నారు. ఈ దీక్ష చేర్యాల ప్రజలను మభ్యపెట్టడానికే కాంగ్రెస్ చేపడుతుందని విమర్శించారు. వీరికి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ఈ సంకల్ప దీక్షను గాంధీభవన్, సచివాలయంలో నిర్వహిస్తే ప్రజలు మిమ్మల్ని విశ్వసిస్తారని అన్నారు. చేర్యాలలో దీక్ష చేయడం ప్రజలను మరోసారి మోసం చేయడమేనన్నారు. దీన్ని మార్చుకుంటే మంచిదని, కాంగ్రెస్ జేఏసీ చేపట్టే ఈ కపట దీక్షను చేర్యాల ప్రాంత ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, మేధావులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. డివిజన్ కోసం ఉద్యమించడమే చేర్యాల ప్రాంత ప్రజలను మరోసారి మభ్యపెట్టడానికేనని, చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి ఏర్పాటు చేసే దాంట్లో అధికార కాంగ్రెస్ పార్టీకి జాప్యం ఎందుకని ప్రశ్నించారు. దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ జేఏసీగా ఏర్పడి ఉద్యమాలు చేయడం అర్థరహితమన్నారు. జేఏసీ, సంకల్ప దీక్షల పేరుతో ప్రజలలో నక్క వినయాలు ప్రదర్శించడం, కపట నాటకాలు ఆడడం సరికాదన్నారు. ఈ సంకల్ప దీక్షను ఈ ప్రాంత ప్రజలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, మేధావులు దీన్ని ముక్త కంఠంతో వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, ఆలేటి యాదగిరి, చొప్పరి రవి కుమార్, దాసరి ప్రశాంత్, నాలుగు మండలాల పార్టీ కార్యదర్శులు బండ కింది అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, ఎండి. షఫీ, పోతిరెడ్డి రాజు,పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికారం అందేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బుధవారం డిస్టిక్ న్యూట్రిషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధ్యక్షతన నర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా బాలలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందేల చూడాల న్నారు. 6 నుంచి 59 నెలల పిల్లలలో రక్తహీనత లోపం రాకుండా ఐరన్ పోలిక్ యాసిడ్మాత్రలు వేయాలని అన్నారు. తల్లిపాలు శ్రేష్టమైనవని చిన్నారులకు తల్లిపాలను పట్టాలని అన్నారు. అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, అంగన్వాడీల్లో పిల్లలకు ఐరన్, పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ వేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో న్యూట్రి గార్డెన్స్ ఏర్పాటుచేసి ఆకుకూరలు, మునగా, కరివేపా, ఔషధ మొక్కలు పండించి విద్యార్థులకు భోజనంలో అందించా లని అన్నారు. ఆర్‌బీఎస్‌కే బృందాలు రెగ్యులర్గా అంగన్వాడీలతోపాటు అన్ని ప్రభుత్వ విద్య సంస్థలను విజిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్, డీడబ్ల్యు శారద, డీపీఓ దేవకిదేవి, డీఈఓ శ్రీనివాసరెడ్డి, డీఎంఅండ్ హెచ్‌ఓ పల్వన్ కుమార్, జెడ్పీ సీఈఓ రమేష్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఈఈలు, సీడీపీఓలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పింఛన్ పెంపు సాధనకై రిలే నిరహారదీక్షలు

- వికలాంగుల హక్కుల పోరాట సమితి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం పించన్ పెంపు సాధనకై జిల్లాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ప్రదాన కార్యదర్శి మద్దెల బాల్ రాజు మాట్లాడుతూ పించన్లు పెంచే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. మా ప్రాణాలు పోయిన సరే పింఛన్ సాధించుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వాయిస్తే ఈ నెల 23 వరకు మా దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ 26న ఛలో హైద్రాబాద్ కార్యక్రమంకు పెద్ద ఎత్తున తరలిరావాలని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి యాచారం జంగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సలీం, జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల సంజీవ, మంచాల మండల అధ్యక్షులు దానయ్య, మండల నాయకులు దాసరమొని గిరిష్, జిలమొని నర్సింహా, పిడుగు శ్రీను, పల్లాటి శ్రీనివాస్, ఆధిభట్ల మున్సిపల్ ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-కొండపాక

ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి బ్యాంకు అధికారులకు సూచించారు. బుధవారం కుకునూరుపల్లిలోని ఏపీజీవీబీ, డీసీసీబీ బ్యాంకులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బ్యాంకులో సీసీ కెమెరాలు పెట్టుకొని ప్రతిరోజు మానిటర్ చేయాలని సూచించారు. అదేవిధంగా బ్యాంకు ముందు సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేసుకొని, బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అల్లారం సిస్టం పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకుల్లో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. బ్యాంకులో తప్పకుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం, డబ్బులు, కాపాడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్ సైడ్, అవుట్ సైడ్ మెయిన్ రోడ్డుపై కూడా ఏర్పాటు చేసుకున్నచో ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి బాగా ఉపయోగపడతాయని సూచించారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత ఎస్సైల సెల్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. మెయిన్ బ్రాంచ్ నుంచి ఇతర బ్రాంచీలకు డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు అన్ని సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొగుట సీఐ లతీఫ్, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ బాలికల జట్టుకు సెయింట్ మేరీస్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



రాష్ట్రస్థాయి వాలీబాల్ బాలికల జట్టుకు సెయింట్ మేరీస్ విద్యార్థిని ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ కాటా రాయప్ప అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థినిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్‌కు చెందిన పి.జయ హాసిని 8వ తరగతి విద్యార్థి ఎంపికయ్యారన్నారు. ఈనెల 16, 17, 18 తేదీల్లో రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 వాలీబాల్ బాలికల జట్టు ఎంపికలు జరిగాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల నుంచి క్రీడాకారులు ఇందులో పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 14 బాలికల వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారిలో పి. జయ హాసిని ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జాతీయ స్థాయి అండర్ 14 బాలికల వాలీబాల్ పోటీలకు ఉత్తరప్రదేశ్ వారణాసిలో డిసెంబర్ 10 నుంచి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు. అక్కడ జరిగే పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు నుంచి మా పాఠశాల విద్యార్థి పాల్గొన డం సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటీ వెంకటేశ్వర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు

- మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-గుమ్మడిదల



వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు సూచిం చారు. బుధవారం గుమ్మడిదల వ్యవసాయ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రస్తుత కూలీల కొరత ఉండడంతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుం డడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుందన్నారు. పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తున్నారు కానీ కొందరు అలాగే పొలంలో వదిలేస్తున్నారన్నారు. తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని దహనం చేయడం రైతులు అవగాహన లోపంతో చేస్తున్న ఈ చర్యతో భూమిలోని అవశేషాలు, ఖనిజలవణాలు నశించి భూసారానికి ముప్పు పొంచి ఉందని తెలిపారు

